


# విజయభాను




విజయవాడ, ఆదివారం 06-05-2018 VIJAYABHANU DAILY VIJAYAWADA EDITION సంపుటి : 10 సంచిక : 329 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ప్రతీ మాటకూ బజారున పడితే
# సహించేది లేదు

- అలాంటి వారు ప్రాణాల మీద ఆశలు వదులుకోవాల్సిందే
- టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరిక



అమరావతి: మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే ప్రాణాలు పోతాయన్న భయం ప్రతి ఒక్కరిలోనూ కలగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. ప్రతీ మాటకూ బజారున పడితే సహించేది లేదన్న ఆయన ఆడవారి జోలికెళ్తే ప్రాణాలమీద ఆశలు వదులుకోవాల్సిందేనని హెచ్చరించారు. దాచేపల్లిలో దుర్ఘటన మానవత్వానికే మాయని మచ్చ అని.. ఈ దురాగతాన్ని ప్రతీ ఒక్కరూ ఖండించాలని కోరారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫోక్సో చట్టంలో సవరించిన నిబంధనలపై ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. ఆడపిల్లలపై అత్యాచారాలకు పాల్పడితే ఉరిశిక్ష విధించేలా కఠినంగా చట్టాలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. నిందితులు ఏ స్థాయి వారైనా సహించేది లేదన్న సీఎం.... లైంగిక వేధింపులపైనా తరువాయి 2లో

## రాష్ట్రంలో
# కాలకేయ పాలన నడుస్తోంది

- సీఎం తన వైఫల్యాల్ని ప్రతిపక్షాలపై రుద్దుతున్నారు
- బాధితురాలి వివరాలు వెల్లడించడం నిబంధనల ఉల్లంఘనే
- పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం
- మహిళలపై దాడులు చేస్తున్న వారంతా టీడీపీ వారే
- విద్య పేరుతో గంటా. నారాయణ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు
- జగన్ అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధం, మహిళలకు రక్షణ
- వరుస అఘాయిత్యాలపై ఎమ్మెల్యే ఆర్.కే. రోజా ఫైర్



విశాఖపట్నం: రాష్ట్రంలో గడచి నాలుగు సంవత్సరాలుగా కర్కశత్వ కాలకేయ ప్రభుత్వం నడుస్తోందని, ఎక్కడ చూసినా మహిళాలకు రక్షణ లేకుండా, పసి బాలలలని చూడకుండా వారిపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నా ప్రభుత్వ పెద్దలు పట్టించుకోవడం లేదనీ, తరువాయి 4లో

# గవర్నర్ వ్యవస్థనే రద్దు చేయాలి

- నిజమైన ఫెడరల్ వ్యవస్థ ఉండాలి
- లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ

జరిగింది. రాజ్యాంగ నిపుణులు సుభాష్ కశ్యప్, సీపీఐ నేత సురవరం సుధాకర్‌రెడ్డి , లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ తదితరులు సదస్సుకు హాజర య్యారు. ఈ సందర్భంగా జేపీ మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశంలో గవర్నర్ల వ్యవస్థ నిర్వీర్యం అవుతోంది. నామినేటెడ్ గవర్నర్లు కేంద్రంలో ఉన్న అధికార పార్టీ రాజకీయ ప్రతినిధులుగా పని చేస్తున్నారు. ఇది గవర్నర్ వ్యవస్థకు విరుద్ధం. నామినేటెడ్ గవర్నర్ల తరువాయి 2లో



## రోజా.. నిజానిజాలు తెలుసుకుని మాట్లాడు

వార్త 2వ పేజీలో చదవండి

## తితిదే పరిధిలోని వివరాలు ఇవ్వండి

వార్త 2వ పేజీలో చదవండి

## నేటి నుంచి పాడేరు మోదకొండమ్మ జాతర

వార్త 2వ పేజీలో చదవండి

## కాంగ్రెస్ పార్టీని శిక్షించక తప్పదు

### అవినీతి, నల్లధనంపై పోరాటం మొదలుపెట్టాం
### ప్రధాని నరేంద్ర మోదీ



తుమకూరు: దాదాపు ఏడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ రైతులకు అన్యాయం చేస్తూనే ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని తుమకూరులో శనివారం ప్రచార ర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జనతాదళ్ (సెక్యులర్), కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల్లో వేర్వేరుగా పోటీ చేస్తున్నట్లు నటిస్తున్నాయని, కానీ అవి అంతర్గతంగా పొత్తు పెంటుకుంటున్నాయని మోదీ ఆరోపించారు. జేడీఎస్ తెర వెనుక కాంగ్రెస్ కోసం పనిచేస్తోందని, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను కాపాడేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. మోదీ నేడు ర్యాలీతో పాటుగా గడాగ్, శివమొగ్గ, మంగళూరులో బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. ప్రచారంలో తరువాయి 2లో

### బిజెపి అభ్యర్థుల్లో కళంకితులే
## ఎక్కువ వారికి మీరు సీట్లిస్తారా?
### ప్రధని మోదీకి రాహుల్ సవాల్



బెంగళూరు : కర్ణాటక ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థుల్లో కళంకితుల గురించి మాట్లాడాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. శనివారం ఆయన ఇచ్చిన ఓ ట్వీట్‌లో బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి యడ్యూరప్ప సహా ఇతర కళంకిత అభ్యర్థుల గురించి 5 నిమిషాలు మాట్లాడాలని డిమాండ్ చేశారు.

మీరు చాలా మాట్లాడుతున్నారు. సమస్య ఏమిటంటే, మీ మాటలకు చేతలకు పొంతన ఉండటం లేదు. కర్ణాటకలో మీ అభ్యర్థుల ఎంపిక సారాంశం ఇదిగో. కర్ణాటకలో మోస్ట్ వాంటెడ్‌ల ఎపిసోడ్ నడుస్తున్నట్లుంది అని రాహుల్ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌తోపాటు పోస్ట్ చేసిన ఓ వీడియోలో రెడ్డి బ్రదర్స్ గ్యాంగ్‌కి ఇచ్చిన 8 టిక్కెట్ల గురించి 5 నిమిషాలు మాట్లాడతారా? అని ప్రశ్నించారు.అవినీతి, మోసం, ఫోర్జరీ చేసినట్లు 23 కేసులున్న వ్యక్తిని సీఎం అభ్యర్థిని చేశారని రాహుల్ దుయ్య బట్టారు. అవినీతి తరువాయి 2లో




## ప్రజలతో సత్సంబంధాలు కలిగివుండాలి

### పోలీసులకు మంత్రి గంటా ఉద్బోధ



వార్త 2లో



# ప్రజలతో సత్సంబంధాలు కలిగివుండాలి

## పోలీసులకు మంత్రి గంటా ఉద్బోధ

విజయనగరం : ప్రజలతో పోలీసులు సత్సంబంధాలను కలిగివుండి, వారితో మమేకమవ్వాలని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ, విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఉద్బోధించారు. స్థానిక పోలీస్ పేరేడ్‌గ్రౌండులో శనివారం జరిగిన పోలీసుల దీక్షంత్ పేరేడ్‌కు ముఖ్యఅతిధిఆ ఆయన హాజరైయ్యారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీసులు బాధ్యతలను గుర్తెరిగి..కేవలం విధి నిర్వహణే కాకుండా మానవతా దృక్పధంతో పనిచేయాలని కోరారు. ఇటీవల ఒక వికలాంగుడు ఒక పరీక్షలకు వెళుతుంటే రెండు నిమిషాలు ఆలస్యమైందని అయితే అక్కడ ట్రాఫిక్‌లో ఉన్న పోలీస్ వారిని బుర్ఖాల మీద ఎత్తుకుని పరీక్షా కేంద్రానికి తీసుకెళ్ళారని...ఆ స్ఫూర్తితో మేం ఇకపై కాంపిటేటీవ్ తదితర పరీక్షలకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు సరైన కారణాలు చెప్పగలిస్తే వారికి పరీక్షాకేంద్రాల్లో అనుమతిని ఇవ్వాలని ఆదేశించామన్నారు. కేవలం లా అండ్ ఆర్డరే కాదు తదితర అంశాల్లో ప్రజలకు అండదండగా ఉండాలని కోరారు. 618 మందిలో 270 మంది పురుషులు, 348మంది మహిళలు ఇక్కడ అత్యుత్తమ శిక్షణ పొందారని వారు భవిష్యత్‌లో ఆయా విధుల్లో క్రమశిక్షణతో రాణించాలని అన్నారు. సమావేశంలో విశాఖ పోలీసు జాయింట్ కమీషనర్ డి.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ అత్యంత ప్రతిభ చూపారని తెలిపారు. శాంతి, బధ్రతలు కాపాడటంలో అదే ప్రతిభ చూపాలన్నారు. క్లిష్టమైన పరిస్థితులను కూడా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. మన కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌కువస్తే ఇచ్చే మర్యాద ఎలా వుంటుందో అలాగే ప్రజలు ఎవరు వచ్చినా అలాగే ప్రవర్తించాలని అన్నారు. జిల్లా పోలీస్ సూపరెంటెండెంట్ ఆఫ్ పోలీస్ జి.పాలరాజ్ మాట్లాడుతూ ఖాకీ అనేది ఒక డ్రెస్ కాదని అదో బాధ్యత అని ..సేవకు ప్రతిరూపమని అన్నారు. రాగద్వేషాలు వదిలి గుణాత్మక మార్పును మనం తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలను ప్రేమించాలని, నేరస్థులను ద్వేషించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మీసాల గీత, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు, మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోజా.. నిజానిజాలు తెలుసుకుని మాట్లాడు

విశాఖపట్నం: తాను ఎవరినైనా వేధించినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని టీడీపీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, వైకాపా ఎమ్మెల్యే రోజాకు సవాల్ విసిరారు. శనివారం విశాఖలో రోజా మీడియా సమావేశంలో తనపై చేసిన వ్యాఖ్యలకు స్పందించిన ఎమ్మెల్యే బండారు సత్యనారామూర్తి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై రోజా చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని తీవ్రంగా స్పందించారు. రోజా క్షమాపణలు చెప్పకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే గుండు గీయిస్తా అని తీవ్రస్వరంతో హెచ్చరించారు. 36 ఏళ్ల రాజకీయ జీవితంలో తనపై ఎలాంటి మచ్చ లేదని, ఏ పోలీం స్టేషన్‌లోనూ నాపై కేసులు లేవని, ఏ మహిళా నాపై ఫిర్యాదు చేయలేదని, నాపై కేసు ఉందని నిరూపిస్తే నేను గుండు గీయించుకుంటానని ఆయన సవాల్ విసిరారు. రోజా.. నీ క్యారెక్టర్ ఏంటీ? నీ చరిత్ర ఏంటీ? చెన్నైలో నీ జీవితమేంటో బయటపెట్టాలా? చెన్నైలో రోజా వేసిన వేషాలు మాకు తెలుసు. దమ్ముంటే నాపై వేధింపుల కేసు నిరూపించాలని ఆయన అన్నారు. రోజా వ్యక్తిగత విషయాలపై మేమెప్పుడూ మాట్లాడలేదు. వ్యక్తిగత విషయాలు మాట్లాడితే.. మేమూ రోజా చరిత్ర బయటపెడతాం. నాపై రోజా చేసిన ఆరోపణలను నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా అని బండారు సత్యనారాయణ రోజాకు సవాల్ విసిరారు.

# నేటి నుంచి పాడేరు మోదకొండమ్మ జాతర

## తరలిరానున్న భక్త జనులు

పాడేరుః మన్యం ప్రజల ఆరాధ్యదైవం మోదకొండమ్మ అమ్మవారి జాతర ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలకు ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు ఉభయ గోదావరి జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు. పాడేరు కేంద్రంగా గతం కంటే వైభవంగా జాతరను నిర్వహించేందుకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఆలయ కమిటీతోపాటు ఐటీడీఏ ఏర్పాటు చేసిన కమిటీ ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది.

**ఉత్సవాలకు అమాత్యుల రాక**

మోదకొండమ్మ ఉత్సవాలకు అమాత్యులు రానున్నారని, అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ఈశ్వరి అధికారులకు, ఉత్సవ కమిటీ సభ్యులకు సూచింఆరు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జాతర ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఆదివారం అమ్మవారి ఆలయం నుంచి సతకంపట్టు వరకు మోదకొండమ్మ ఘటాల ఊరేగింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు హాజరవుతారని చెప్పారు. ఉత్సవాల ముగింపు రోజున జిల్లాకు చెందిన మంత్రులు గంటా శ్రీనివాసరావు, అయ్యన్నపాత్రుడు రానున్నారని పేర్కొన్నారు.

# తితిదే పరిధిలోని ఆలయాల వివరాలు ఇవ్వండి

ఢిల్లీ: తితిదే పరిధిలో ఉన్న ఆలయాలు, పురాతన కట్టడాల వివరాలివ్వాలంటూ కేంద్ర పురావస్తుశాఖ తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌కు లేఖరాయడం చర్చనీయాంశంగా మారింది. పురాతన కట్టడాలను తొలగించి కొత్త నిర్మాణాలు చేపడుతున్నారని, పూర్వకాలంలో రాజులు ఇచ్చిన విలువైన ఆభరణాలు, భక్తులు సమర్పిస్తున్న కానుకలకు సరైన భద్రత కల్పించడంలేదని ప్రధాని కార్యాలయానికి ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. వీటిపై స్పందించిన కేంద్రం పరిశీలించి నివేదిక సమర్పించాలని పురావస్తుశాఖను ఆదేశించింది. దీంతో తిరుమలలో ఉన్న పురాతన ఆలయాలు, భవనాల వివరాలన్నింటినీ సాధ్యమైనంత త్వరగా అందజేయాలని కేంద్ర పురావస్తు శాఖ తితిదేను కోరింది. ఈ మేరకు అమరావతిలో ఉన్న పురావస్తు శాఖ ప్రాంతీయ కార్యాలయం తితిదే ఈవోకు లేఖ రాసింది.

**తితిదే వర్గాల స్పందన..**

అమరావతి ప్రాంతీయ కార్యాలయం ద్వారా తితిదేకు పంపిన లేఖపై అధికారులు పూర్తిగా స్పందించడంలేదు. లేఖ రాసినట్టు తమకు సమాచారం ఉంది గానీ దాన్ని పూర్తిగా పరిశీలించాకే తాము నిర్ణయం తీసుకుంటామని చెబుతున్నారు. కేంద్ర పురావస్తు శాఖ తితిదే పరిధిలోని తిరుమలలో ఉన్న ఆలయాలను పరిశీలించేందుకు ఓ బృందం వస్తోందన్న సమాచారం ఉందన్నారు.

ఈ లేఖను అన్ని కోణాల్లోనూ పూర్తిగా పరిశీలించాకే ప్రత్యుత్తరం రాస్తామని పేర్కొంటున్నారు. తితిదే ఆలయాలు, భవనాలు పురావస్తు శాఖ పరిధిలోకి వెళ్తే.. భక్తులకు అవసరమైన స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు ఆటంకం ఏర్పడుతుందని ఉన్నతాధికారులు ఇప్పటకీ అభిప్రాయపడు తున్నారు.

## జీవీయంసీ 65వ వార్డులో

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక: జీవీయంసీ 65వ వార్డులో అభివృద్ధి పనులకు శనివారం గాజువాక తెదేపా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శంకుస్థాపన చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ. కోటి 50లక్షలు విలువ చేసే ఎస్సీ నిధుల నుంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమా నికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో తెదేపా నాయకులు బొండాజగన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ సదస్సును జయప్రదం చేయండి

## రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ

ఒంగోలు : రాష్ట్ర మైనారిటీ సదస్సును జయప్రదం చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి.నారాయణ కోరారు. జిల్లా పార్టీ కార్యా లయంలో ఆయన సదస్సుకు జన సమీకరణపై నియోజకవర్గాల వారీగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మంత్రి శిద్దా రాఘవరావు, జిల్లా తెదేపా అధ్యక్షుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తో కలిసి సమీక్ష జరిపారు. నియోజకవర్గాల వారీగా సమీకరించాల్సిన లక్ష్యాలను ఆయా ఎమ్మెల్యేలకు వివరించారు. సదస్సుకు జిల్లా వ్యాప్తంగా 25 వేల మంది కార్యకర్తలను సమీకరించాలని కోరారు. వారికి రవాణా సదుపాయం కల్పిస్తామని, ప్రత్యేకంగా నియోజకవర్గాల వారీగా బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 14వతేదీ గుంటూరులో పెద్ద ఎత్తున మైనారిటీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.

**మొదటి పేజీ తరువాయి**

# గవర్నర్ వ్యవస్థనే రద్దు చేయాలి

వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు కేంద్రం చేతిలో ఉంది. నిజమైన ఫెడరల్ వ్యవస్థ ఉండాలి... అధికార వికేంద్రీకరణ చేయాలి. గతంలో ఎన్టీఆర్, జ్యోతిబసు తదితరులు ఫెడరల్ వ్యవస్థ కోసం పోరాడారు అని జేపీ వివరించారు.

# ప్రతీ మాటకూ బజారున పడితే సహించేది లేదు

నిశ్శబ్దాన్ని ఛేదించాలన్నారు. అరాచకాలను ప్రతిఘటించాలని... ఆడపిల్లలు అబలలుగా కాకుండా సబలలుగా మారాలని సూచించారు. ఆడబిడ్డలకు రక్షగా... కదులుదాం పేరిట సోమవారం నిర్వహించే ప్రజా చైతన్య ర్యాలీని విజయవంతం చేయాలని.. మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు అన్నివర్గాల వారు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇది ఒక ప్రజా ఉద్యమమని... ఉన్మాదులపై పోరాటం కొనసాగించాలన్నారు. డ్వాక్రా మహిళలు, సాధికార మిత్రలు ప్రజలను చైతన్య పరచాలని... దాచేపల్లి దుర్ఘటనపై డాక్యుమెంటరీ రూపొందించాలని సూచించారు. అత్యాచారాల నుంచి రాజకీయ లబ్ధి పొందాలని చూడటం హేయమని దుయ్యబట్టారు. తప్పుడు పనులకు, తప్పుడు రాజకీయాలకు పాల్పడితే సహించనని హెచ్చరించారు. నిందితుడి పార్టీ నేతలే విమర్శలు చేయడం విడ్డూరమని ఎద్దేవా చేశారు.

# కాంగ్రెస్ పార్టీని శిక్షించక తప్పదు

భాగంగా కాంగ్రెస్ పార్టీ విధానాలను మోదీ దుయ్యబట్టారు. ఇందిరాగాంధీ కాలం నుంచే కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలను అమాయకుల్ని చేసి ఎన్నికల్లో గెలుస్తోందన్నారు. గతంలో ఆ పార్టీ చేసిన తప్పుడు విధానాల వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు అబద్ధపు ప్రమాణాలు చేస్తోందని, వ్యవసాయ రంగాన్ని చాలా నిర్లక్ష్యం చేసిందన్నారు. కర్ణాటక అభివృద్ధి దిశగా వెళ్లాలనుకుంటే కాంగ్రెస్‌ను శిక్షించక తప్పదని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అవినీతి, నల్లధనంపై పోరాటం మొదలుపెట్టిందని, తాము అవినీతిని ఏమాత్రం సహించమని మోదీ అన్నారు. తుమకూరును స్మార్ట్ నగరంగా అభివృద్ధి చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిధుల్ని దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. తాము సూక్ష్మ నీటిపారుదల ప్రాజెక్టులు, నీటి వనరుల అనుసంధానంపై పనిచేస్తున్నామని, ఇందులో కర్ణాటకలోని ప్రాజెక్టులు కూడా ఉన్నాయని మోదీ చెప్పుకొచ్చారు.

# బిజెపి అభ్యర్థుల్లో కళంకితులే

కేసుల్లో ఉన్న మీ (బీజేపీ) టాప్ 11 నేతల గురించి ఎప్పుడు మాట్లాడతారని ఈ వీడియోలో ప్రశ్నించారు. ఈ వీడియోలో బీజేపీ నేతలు శ్రీరాములు, సోమశేఖర్ రెడ్డి, సురేష్ బాబు, కట్టా సుబ్రహ్మణ్య నాయుడు, సీ టీ రవి, మురుగేశ్ నిరానీ, కృష్ణయ్య శెట్టి, మాలూర్, శివన గౌడ, అశోక్, శోభ కరంద్లాజే ఫొటోలు ఉన్నాయి. వీరంతా మే 12న జరిగే శాసనసభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు.


మీ సమాధానం కోసం ఎదురు చూస్తున్నాను. మీరు సమాధానాలు చెప్పడానికి కాగితాలు చూడొచ్చు అని రాహుల్ సవాల్ చేశారు.

## మహిళలపై, మైనర్ బాలికలపై జరుగుతున్న

# అత్యాచారాలను ఖండించాలి

## వైసీపీ విశాఖ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము

సబ్బవరం: నేడు దేశంలో రాష్ట్రంలో మహిళలపై, మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను ప్రతి మానవతావాది ఖండించాలని పేర్కొన్నారు. శనివారం సబ్బవరంలో ఆయన నివాసంలో కొటాన రాము విలేకర్లతో మాట్లాడుతూ నేడు దేశంలో, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ప్రతి మానవతావాది ఖండించాలన్నారు. కొంతమంది మృగాలు రాక్షసులుగా తయారవుతున్నారని, అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు గురించి ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తీసుకొనివచ్చి మహిళలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉగ్రవాదులు కన్న నరరూప రాక్షసులుగా తయారవుతున్న వారికి ఉరిశిక్ష వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళల మాన, ప్రాణాలను రక్షణ కల్పించవలసినదిగా కోరారు. ఒక సంఘటన మరువక ముందే యింకొక ఘటన జరుగుతుందని, విటిని కేంద్ర



రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్ట లేవా అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నేడు సభ్య సమాజం తలదించుకునేలా మహిళలపై దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

## ఈనెల 7న ఆడబిడ్డలకు

# రక్షణ కల్పించాలని ర్యాలీ

కొయ్యూరు : మే 7న తేదీన ఆడబిడ్డలకు రక్షణ కల్పిద్దాం అనే ర్యాలీ కార్యక్రమంలో మండలంలోని అధికారులు, మహిళలు, విద్యార్థులు పాల్గనాలని కొయ్యూరు ఎంపిడిఒ జెజె.ఇమ్మానుయేల్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం, దేశవ్యాప్తంగా ఆడపిల్లలు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ప్రతిఘటించాలని విషయంపై ప్రజలకు, యువతకు అవగాహన కల్పించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాచైతన్య ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. డ్వాక్రా మహిళలు, సాధికార మిత్రలు, ప్రజలను చైతన్యపరచాలని కోరారు. దచేపల్లి దుర్ఘటన మానవత్వానికి మాయని మచ్చని, ఈ ఘటన అందరు ఖండించాలని కోరారు. అదే విధంగా ప్రతీ పంచాయతీలో కార్య దర్శులు ఈ కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించాలన్నారు.

# రాష్ట్రస్థాయి జర్నలిస్టుల క్రికెట్ పోటీల లోగో ఆవిష్కరణ

- 14 నుంచి 20 వరకు మ్యాచ్‌ల నిర్వహణ
- క్రీడాకారులకు రవాణా, వసతి, భోజన సదుపాయం
- 13 జిల్లాల నుంచి 16 జట్లు రాక



విశాఖపట్నం: వైజాగ్ జర్నలిస్టుల ఫోరం... సిఎంఆర్ రాష్ట్రస్థాయి 4వ అక్రిడేటెడ్ జర్నలిస్టుల క్రికెట్ పోటీలు ఈ నెల 14 నుంచి ప్రారంభం కానున్నాయి. విశాఖ స్పోర్ట్స్ జర్నలిస్టుల సహకారంతో ఈ మ్యాచ్‌లు వారం రోజుల పాటు విశాఖలోని పలు మైదానాల్లో జరగనున్నాయని ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్.దుర్గారావులు తెలిపారు. శనివారం ఇందుకు సంబంధించిన లోగోను విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ఇప్పటికే ఆధార్, రేషన్‌కార్డు, పాస్‌పోర్టు మేళాలు నిర్వహించామని ఈవారంలో డ్రైవింగ్, లైసెన్స్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. 14 నుంచి 20వతేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి క్రికెట్ మ్యాచ్‌లను జయప్రదం చేయాలని కోరారు. హెల్త్ ఇన్సూరెన్స్, ప్రమాద బీమా పాలసీల వ్యవహారంలో సభ్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఆయా పథకాలను వినియోగించుకోవాలని కోరారు. జూన్ 10న జర్నలిస్టుల పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు, మీడియా అవార్డులు ఏయూ వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో అతిధులు చేతుల మీదుగా ప్రదానం చేస్తామన్నారు. టోర్నీ ఛైర్మన్ దుర్గారావు మాట్లాడుతూ 13 జిల్లాల నుంచి 16 జట్లు హాజరుకానున్నట్లు తెలిపారు. తూర్పు గోదావరి, కాకినాడ, అనంతపురం జిల్లాల నుంచి రెండేసి జట్లు హాజరవుతున్నాయన్నారు. మిగిలిన జిల్లాల నుంచి ఒక్కొక్క జట్టు హాజరు కానుందన్నారు. క్రీడాకారులకు రవాణా, వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామని, 10న అతిథుల చేతులు మీదుగా బహుమతుల ప్రధానం చేయడం జరుగుతుం దన్నారు. పోర్టు స్టేడియంతో పాటు మరిన్ని మైదానాల్లో మ్యాచ్‌లు జరుగు తాయన్నారు. ఈ కార్యక్రమంలో విజెఎఫ్ ఉపాధ్యక్షులు, కో ఛైర్మన్‌లు ఆర్.నాగరాజు పట్నాయక్, నానాజీ, దాడి రవికుమార్, పి.ఎన్.మూర్తి, స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసి యేషన్ అధ్యక్షులు ఉమాశంకర్‌బాబుతో పాటు ఎన్ఎన్ఆర్, ఇతర ప్రతినిధులు హాజరయ్యారు.

# ప్రజాసంక్షేమమే తెదేపా ధ్యేయం

గాజువాక: రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే తెదేపా ప్రభుత్వం ధ్యేయమని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు పేర్కొన్నారు. జీవీయంసీ 49వ వార్డు చింతల్లోవలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ఎమ్మెల్యే గణబాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమంలో,అభివృద్దిలో ఎక్కడా రాజీపడకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నట్లు తెలిపారు. సుమారు రూ. 4కోట్ల తో గడిచిన నాలుగునెలలో పశ్చిమలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నట్లు తెలిపారు. ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకొని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరూ వినయోగించుకోవాలని కోరారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు ప్రజాసమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జిసోమేష్, పబ్లిక్ వర్క్స్ డి.ఇ.ఏడుకొండలు, ఎఇరత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకృష్ణుని పురాతన విగ్రహం లభ్యం

వింజమూరు : వింజమూరు మండలంలోని చంద్రపడియలో ఉపాధి కూలీలు పనులు చేస్తుండగా తవ్వకాల్లో పురాతన శ్రీ కృష్ణుని ఏకశిలా విగ్రహం లభ్య మైందని గ్రామస్థులు తెలిపారు. సీనియర్ మేట్ మాధవరెడ్డి ఉపాధి కూలీలతో పనులు చేయిస్తుండగా చాకిరేవుమడుగు వాగులో తవ్వుతుండగా ఈ విగ్ర హం బయటపడింది. కూలీలు ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఎడ్ల బండిపై ఊరేగింపుగా రామాలయం వద్దకు తెచ్చారు. ధాన్యపు రాశిలో విగ్రహాన్ని ఉంచారు. మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు చేయనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. శ్రీ కృష్ణుని విగ్రహం బయట పడిన విషయం తెలుసుకుని గ్రామస్థులు స్వామి వారి విగ్రహాన్ని దర్శించుకుని పూజలు చేశారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

VIZAG ...ahead

'e' Procurement Tender Notice No.08/2018-19/SE(W)/EE-IVB/DB, Dt:05-05-2018

| | | |
|---|---|---|
| 01. Number of Works | : 7 Nos | |
| 02. Value of Works (ECV) | : Rs.75.89 Lakhs | |
| 03. Down Loading Starting Date | : 05-05-2018 @ | 2.00 PM |
| 04. Down Loading Ending Date | : 19-05-2018 @ | 3.00 PM |
| 05. Last date of Bid submission | : 19-05-2018 @ | 3.30 PM |
| 06. Date of Opening of Tender | : 19-05-2018 @ | 4.00 PM |

Note:For any other details required in respect of above tender notice, please contact EE-IV(B) before applying for tender schedules and visit vsp @ www.apeprocurement.gov.in.

EE-IVB

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ విశాఖ

ఇంటింట మరుగుదొడ్డి - బహిరంగ మల విసర్జనకు స్వస్తి

# 12వ వార్డులో ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిబిరం



విశాఖపట్నం: రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి శనివారం 12వ వార్డులో రామలింగేశ్వర గుడి దగ్గర ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు. ఈ శిబిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీల సమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. గాజువాకలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా స్థానికలలో ఆధిక శాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నట్లు వైద్యలు గుర్తించారు. ఉచిత వైద్య శిబిరం దగ్గర ప్రజలకు ఉచిత మజ్జిగ-మంచి నీరు సేవా కేంద్రాన్ని ప్రారంభించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా శనివారం 200 మందికి దంత పరీక్షలు, 200 మందికి కంటి వైద్య పరీక్షలు, 180 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు, 250 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు పైలా ముత్యాలనాయుడు, ముక్కా ఈశ్వరి, పి.లక్ష్మణ్, ఎన్.శ్యామల, ఎమ్, కిశోర్, ముక్కా ముత్యాలనాయుడు, రమణ, వి.రవికుమార్ ట్రస్ట్ నిర్వాహకులు ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, శంకరావు తదితరులు పాల్గొన్నారు.




# గీతం ఎమ్మెస్సీ ప్రవేశ పరీక్షకు అనుహ్య స్పందన



సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో నిర్వహిస్తున్న ఎమ్మెస్సీ కోర్సులకు జాతీయ స్థాయిలో గీతం సైన్స్ అడ్మిషన్ టెస్ట్ (జీశాట్-2018)కు శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్షకు అనుహ్యస్పందన లభించిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి తెలిపారు. ఎమ్మెస్సీలో అప్లైడ్ మేథ్స్, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఫిజిక్స్, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ, ఫుడ్ సైన్స్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, బయో ఇన్ఫర్మేటిక్స్, ఎలక్ట్రానిక్ సైన్స్,డేటా సైన్స్ కోర్సులతో పాటు మూడేళ్ల కాల వ్యవధి గల ఎంసిఎ కోర్సుకు ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించామన్నారు.ఈ ప్రవేశ పరీక్షకు దాదాపు వెయ్యి మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.ఈ నెల ఆఖరులోగా ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు.

***బిఎస్సీ కోర్సులకు 21 వరకు దరఖాస్తులు:***

ఇంటర్ బైపిసి సబ్జెక్టులతో ఉత్తీర్ణత అయిన విద్యార్థులకు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ద్వారా బ్యాచులర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ (బిఇఎమ్), బ్యాచులర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బిసిఎ), ఐదేళ్ల ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, బిఎస్సీలో బయోకెమిస్ట్రి, మైక్రోబయాలజీ, బయెఇన్ఫర్మేటిక్స్, బయోటెక్నాలజీ, ఫుడ్ టెక్నాలజీ కాంబినేషన్‌లతో కోర్సులను ఆఫర్ చేస్తున్నారు. అలాగే ఎంపిసి విద్యార్థులకు మేథ్స్, ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్ కాంబినేషన్‌లతో బిఎస్సీ డిగ్రీ కోర్సులను ఆఫర్ చేస్తున్నామని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి తెలిపారు. వీటిలో ప్రవేశానికి జూన్ 9వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. దీనికి సంభందించి మే 21వ తేదివరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. వివరాలకు గీతం వెబ్‌సైట్‌ను పరిశీలించవచ్చునన్నారు.

# ఓటర్ల నమోదు ఇ.ఆర్.ఓ సైట్ పై అవగాహన అవసరం



ఎన్ఏడీ కొత్తరోడ్ : ఓటర్ల నమోదు ప్రక్రియ లో కొత్త ఇ.ఆర్.ఓ సైట్ పై సిబ్బందికి అవగాహన అవసరమని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.ప్రమీల గాంధీ అన్నారు. ఈ మేరకు జీవీఎంసీ జోన్-6 కార్యాలయంలో శనివారం బిఎల్.ఓ లకు ఇ.ఆర్.ఓ సైట్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే ఓటర్ల నమోదుకు సంబంధించి ఆన్‌లైన్ విధానంపై జీవీఎంసీ జోన్-4 కార్యాలయంలో గత వారం అవగాహన కల్పించామన్నారు. సుమారు 237 మంది బి.ఎల్.ఓలకు ఇ.ఆర్.ఓ సైట్ పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించటం జరిగిందని తెలియజేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ జోన్ -4,6 కమిషనర్లు ఎస్.రమణమూర్తి , చుక్కల సత్యనారయణ, డి.టి రామలక్ష్మి పెద్ద సంఖ్యలో బి.ఎల్.ఓలు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా కోసం దీక్షలో కూర్చున్న ఎమ్మెల్యే పంచకర్ల

# ప్రత్యేక సాధనే లక్ష్యం

## యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు




యలమంచిలి రూరల్ : ప్రత్యేక హోదా సాధనే టీడీపీ లక్ష్యమని యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. శనివారం యలమంచిలిలో గత 40 రోజులుగా చేపడు తున్న దీక్షలకు మద్దతుగా దీక్షలో కూర్చున్నారు. అనంతరం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రంకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విశాఖ రైల్వేజోన్, ఉత్తరాంధ్ర, రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజీ వంటి విభజన హామీలు వెంటనే నెరవేర్చాలన్నారు. ఈ సైకిల్ ర్యాలీ మున్సిపాలిటీ పరిధిలోని సోమలింగ పాలెం, జంపపాలెం, తురంగలపాలెం, రామ రాయుడుపాలెం, కట్టు పాలెం, బైపాస్ మీదుగా కొక్కిరాపల్లి, వెంకటా పురం, పెదపల్లి మంత్రిపాలెం, యర్రవరం నుండి బైక్ ర్యాలీ చేశారు.

ఈ కార్యక్రమంలో యలమంచిలి పార్టీ అధ్యక్షులు ఆడారి ఆనంద్‌కుమార్, విశాఖ డెయిరీ ఐకాన్ క్రాంతి ఆసుపత్రి సిఇఒ, యల మంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి, కౌన్సిలర్లు, టీడీపీ, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఈ నెల 7న అల్లూరి వర్ధంతి ర్యాలీ

కొయ్యూరు : ఈ నెల 7న అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బైక్ ర్యాలీ, రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు అల్లూరి కమిటీ తెలిపారు. అల్లూరి కమిటీ నేత కురుజు శ్రీను విలేకరులతో మాట్లాడుతూ అల్లూరి పార్కు నుండి ద్విచక్ర వాహనాలతో ర్యాలీ చేస్తామన్నారు. రక్తదాతలు ఎవరైనా రక్త దానం చేయాలనుకుంటే 9492249439, 9494925729 ఈ నెంబర్లను సంప్రదించాలన్నారు.

# విమ్స్ ప్రైవేట్‌పరం చేయొద్దు

## పర్మెనెంట్ వైద్యులను కేటాయించాలని.. మంత్రి గంటాకు సిపిఎం వినతి



విశాఖపట్నం: ఉత్తరాంధ్ర ప్రజలకు మెరుగైన వైద్యసేవలందిస్తున్న విమ్స్ సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్‌ను ప్రైవేట్‌పరం చేయరాదని గత వారంలో మంత్రి గంటా శ్రీనివాసరావును సిపిఎం బృందం కలిసి వినతిపత్రం అందజేసింది. దీనికి మంత్రి గంటా శ్రీనివాసరావు స్పందించి శనివారం విమ్స్ డైరెక్టర్‌ను, సిపిఎం నాయకులను మంత్రి గారి ఇంటికి పిలిపించి చర్చలు జరిపారు.

సిపిఎం పార్టీ నగర కార్యదర్శి బి.గంగారావు ముందుగా మాట్లాడుతూ విమ్స్ ప్రారంభించాలని సిపిఎం అనేక పోరాటాలు చేసిన ఫలితంగా తెలుగుదేశం ప్రభుత్వం విమ్స్‌ను 2016లో ప్రారంభించింది. ఉత్తరాంధ్రాకే తలమానికంగా నేడు విమ్స్ ఉందన్నారు. విమ్స్‌ను పూర్తిస్థాయిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా ప్రభుత్వం అభివృద్ధి చేయకుండా పిపిపి పేర ప్రైవేటీకరణ చర్యలు ప్రారంభించడం చాలా ఆందోళన కలిగిస్తున్నది. అందులో భాగంగానే 33 జివోను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. తొలుతగా 10 సూపర్ స్పెషాలిటీ విభాగాలు ప్రైవేట్‌పరం చేస్తామని ఆ జివోలో పేర్కొన్నారని తెలిపారు. తక్షణమే ఈ జివోను రద్దుచేయాలని విజ్ఞప్తి చేసారు.

ఇప్పటికే విమ్స్‌లో రక్తపరీక్షలు, ఎక్స్‌రేలు, అల్ట్రా సిటి, ఎంఆర్ఐ స్కానింగ్‌లు ప్రైవేట్ సంస్థలకిచ్చి భారీగా చార్జీలు వసూలు చేస్తున్నారని మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్ళారు. సామాన్యుడుకి ఏ చిన్న జ్వరం వచ్చినా, వ్యాధులొచ్చినా భారం విపరీతంగా పడుతుందన్నారు.

ప్రైవేట్ వైద్యానికి సమానంగా ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. మందులు ఉచితంగా ఇవ్వడంలేదన్నారు. హైదరబాద్ నిమ్స్ తరహాలో విశాఖ విమ్స్ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్యం ప్రభుత్వమే ఉచితంగా అందించేటట్లుగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం విమ్స్ ఆసుపత్రికి తగిన నిధులు ఇప్పటి వరకు కేటాయించలేదని, పర్మెనెంట్ వైద్యులు, ఇతర సిబ్బందిని నియమించలేదన్నారు. ఇప్పటి వరకు పనిచేస్తున్న సిబ్బంది అంతా డిప్యుటేషన్‌పై వచ్చి పనిచేస్తున్నారని తెలిపారు.

మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ విమ్స్‌లో వైద్యం ఏ విధంగా అందిస్తున్నాం. చార్జీలు ఎంతెంత వసూలు చేస్తున్నాం. విమ్స్‌కు ప్రభుత్వం నుండి కావాల్సిన సహకారం, నిధులు ఎంత అవసరం, వైద్యం సిబ్బంది వాటి పరిస్థితిని విమ్స్ డైరెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు.

సిపిఎం నాయకులు మాట్లాడిన దానికి సమాధానమిస్తూ మొత్తం సమాచారం తీసుకుని ఇచ్చిన జివోను వెనుక్కు తీసుకునేలా చర్యలు తీసుకుంటామని, 10 సూపర్ స్పెషాలిటీ విభాగాలను పిపిపి క్రింద ఇవ్వకుండా ఉండేందుకు అసరమైన నిధులు కేటాయింపు, వైద్య సిబ్బంది విషయమై ముఖ్యమంత్రి గారితో మాట్లాడుతానని తెలిపారు. పేద, సామాన్యులపై భారాలు పడకుండా హామీ ఇచ్చారు.

గంటా శ్రీనివాసరావును కలిసిన వారిలో సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు వి.యస్.పద్మనాభరాజు, ఆర్.కె.ఎస్.వి.కుమార్, నగర కమిటీ సభ్యులు పి.మణి, మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు, ఆరిలోవ జోన్ కార్యదర్శి పి.శంకరరావులున్నారు.

# వృతి నైపుణ్యతతో ఉపాధి అవకశాలు



కంచరపాలెం : వృతి నైపుణ్యత తో ఉపాధి అవకాశాలు సాధ్యమని జిల్లా ఉపాధి కల్పనాధి కారులు వెంకటరత్నం, సుధా పెర్కొన్నారు. ఈమేరకు జివిఎంసి 40 వ వార్డు పరిధిలో ప్రధాన మంత్రి కౌశల్ కేంద్రాన్ని నిర్వహిస్తున్న ఐ.సి.ఎ, ఈ .డి.యు స్కిల్స్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం విద్యార్థులకు విద్యార్థి తల్లి దండ్రులకు వృతి విద్య నైపుణ్యత పై అవగహన కల్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లడుతూ . వివిద ట్రెడ్ లకు సంబందించి విద్యనభ్యసించిన విద్యార్థులకు ప్రధాన మంత్రి కౌశల్ కేంద్రం ఎంతగానో ఉపయోగ పడుతుందని కేంద్రంతో శిక్షణ పొందిన వారు ఎంప్లాయిమెంట్ కార్డు పొంది పలు సంస్థల్లో ఉద్యోగాలు పొందేందుకు అవకాశంఉందన్నారు . ముఖ్యంగా గ్రామీణ ప్రాంతల్లో ఉన్న నిరుద్యోగ యువతి యువకులు వృతి నాపుణ్యత తో ఉన్నత స్థానాలను అధిరోహించొచ్చని వివరించారు . అదిశగా విద్యార్థి తల్లి దండ్రులు ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గున్న


జన శిక్షణ సంస్థాన్ చైర్మన్ బి.సత్యనారయణ మాట్లడుతూ కౌశల్ కేంద్రం కేంద్రంతో శిక్షణ పొందిన వారు స్వయం ఉపాధి పొందేందుకు బ్యాంకులు ముద్ర రుణాల పేరిట 50 వేల నుండి 5 లక్షల వరకు రుణాలు అంధిస్తున్నాయన్నారు. ప్రభుత్వ అదేశాలమేరకు జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో గ్రామ స్వరాజ్ అభియాన్ పేరిట ఏప్రిల్ 14 నుండి మే 5 వరకు నిరుద్యోగ యువతి, యువకులకు వృతి నైపుణ్యత పై అవగహన కల్పించి విదంగా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు . కార్యక్రమాన్ని ఐ .సి.ఎ , ఈ .డి.యు స్కిల్స్ ప్రైవేటు లిమిటెడ్

సెంటర్ మేనెజర్ జి.భాగ్యరాజు పర్యావేక్షించారు .

## మెరుగైన ఫలితాలిస్తున్న

# విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సులు




సిఎండి హెచ్.వై.దొర

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, సత్వర సేవలందించేందుకు ఏర్పాటు చేస్తున్న విద్యుత్ అవగాహన సదస్సులకు మంచి స్పందన లభిస్తుందని సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ హెచ్.వై.దొర పేర్కొన్నారు. సంస్థ అమలు చేస్తున్న పథకాల గురించి సంస్థ అందిస్తున్న సేవలు గురించి వినియోగదారులకు అవగాహన పెంపొందించేందుకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో ప్రతి సెక్షన్ కార్యాలయాల్లో వినియోగదారులకు ఈ అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవగాహన సదస్సులలో విద్యుత్‌శాఖ డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, అసి స్టెంట్ ఇంజనీర్ల ఆధ్వ ర్యంలో జరిగే ఈ కార్య క్రమాలలో ఆయా సెక్షన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారు లకు పథకాలు, సేవల గురించి వివరిస్తున్నా రన్నారు. ఇందులో ముఖ్యంగా విద్యుత్ సరఫరాలో నాణ్యత, విద్యుత్ ఆదా, వినియోగదారులకు సత్వర సేవలు అనే అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ సదస్సులలో ఎన్‌టిఆర్ జలసిరి పథకం, అగ్రికల్చరల్ డిమాండ్ సైడ్ మేనేజ్‌మెంట్, రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్, ఎల్‌ఈడి బల్బులు, జగ్జీవన్‌జ్యోతి పథకాల గురించి మరియు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (ఈఓడిబి), ఊర్జామిత్ర, స్పాట్ బిల్లింగ్, స్టార్ రేటెడ్ ట్రాన్స్‌ఫార్మర్లు, వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్, కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు, నగదు రహిత చెల్లింపులు మొదలగు సేవల గురించి ఈ సదస్సులలో వివరిస్తున్నారన్నారు. వినియోగదారులు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లో వోల్టేజి సమస్యలు, పనిచేయని ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ ప్రమాదాలు, బిల్లులలో సమస్యలు, విద్యుత్ తీగలు వేలాడటం మరియు తెగిపోవటం వంటి సమస్యలను టోల్ ఫ్రీ నెం.1912కు తెలియజేస్తే వాటిని తక్షణం పరిష్కరిస్తారని సిఎండి హెచ్.వై.దొర తెలిపారు. ఏప్రిల్ 20వతేదీ నుండి ఇప్పటివరకు శ్రీకాకుళం-65, విజయనగరం-77, విశాఖపట్నం-90, తూర్పు గోదావరి-86, పశ్చిమ గోదావరి-91 సెక్షన్ కార్యాలయాలలో వినియోగదారులకు అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**ఇంజనీరింగ్ పనులు**

1. ప్రకటన నెం. eT-Central-WAT-03-2018, తేదీ. 27.04.2018

**పని పేరు:** (1) వాల్తేరు డివిజన్‌లో KK-I లైను నందలి వివిధ స్టేషన్స్ వద్ద త్రూ టర్న్-అవుట్ రిన్యూవల్ (TWS+CMSC మాత్రమే) ప్రస్తుతమున్న 3 సెట్లు మరియు TTR (TWS మాత్రమే)- 24 సెట్లు 60Kg 1 in 12 మరియు TTR (CS మాత్రమే) 6 సెట్లు 60Kg 1 in 8½ పాయింట్స్ మరియు క్రాసింగ్స్‌ను కొత్త 60Kg కర్వ్‌డ్ స్విచ్‌లు మరియు CMS క్రాసింగ్స్‌తో నిర్వర్తించుట.
(2) వాల్తేరు డివిజన్‌లో KK-I సెక్షన్ నందు సీనియర్ డివిజనల్ ఇంజనీరు/సెంట్రల్ వాల్తేరు వారి పరిధీలో గోరాపూర్ మరియు మల్లిగురా మధ్యన కి॥మీ 117.98 నుండి కి॥మీ 218.13 (ప్యాచెస్‌లో) వరకు 22.98 కి॥మీ పొడవునకు PSC-14 స్లీపర్లుపైన ప్రస్తుతమున్న 60 KG రైల్స్‌ను కొత్త ఎలాస్టిక్ ఫాస్టెనింగ్స్‌తో త్రూ ఫాస్టెనింగ్ రిన్యువల్.
(3) వాల్తేరు డివిజన్‌లో KK-I సెక్షన్ నందు సీనియర్ డివిజనల్ ఇంజనీరు/సెంట్రల్/వాల్తేరు వారి పరిధీలో బొర్రా గుహలు మరియు మనబార్ స్టేషన్స్ మధ్య కి॥మీ 79.172 నుండి కి॥మీ 191.834 వరకు (ప్యాచెస్‌లో) 18.165 కి॥మీ పొడవునకు PSC-14 స్లీపర్లు పైన వేయబడి ప్రస్తుతమున్న 52/60Kg 90 UTS రైల్స్‌ను కొత్త 60Kg 90 UTS రైల్స్‌తో త్రూ రైల్ రిన్యువల్ (ప్రైమరి).

**సుమారు పని విలువ:** ₹ 1,41,27,224.74, బయాన: ₹ 2,20,640/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 18 (పద్దెనిమిది) నెలలు.

2. ప్రకటన నెం. eT-Central-WAT-04-2018, తేదీ. 27.04.2018

**పని పేరు:** (1) వాల్తేరు డివిజన్‌లో KK-I నందు సీనియర్ డివిజనల్ ఇంజనీరు/సెంట్రల్ /వాల్తేరు వారి పరిధిలో బొడ్డవర-కోరాపుట్ స్టేషన్స్ మధ్య కి॥మీ 34.613 నుండి కి॥మీ 188.500 వరకు (ప్యాచెస్‌లో) 32.21 కి॥మీ పొడవునకు 60Kg రైల్స్ క్రింద వేయబడిన ప్రస్తుతమున్న PSC-14 స్లీపర్లును (RDSO డ్రాయింగ్ RDSO/T-7008 25T యాక్సిల్ లోడెడ్ ట్రాఫిక్ కొరకు ప్రకారం) కొత్త PSC-14 స్లీపర్లుతో త్రూ స్లీపర్ రిన్యువల్ (ప్రైమరి).
(2) వాల్తేరు డివిజన్‌లో KK-I సెక్షన్ నందు సీనియర్ డివిజనల్ ఇంజనీరు/సెంట్రల్/వాల్తేరు వారి పరిధిలో మల్లివీడు-మల్లిగురా స్టేషన్లు మధ్యన కి॥మీ 10.00 నుండి కి॥మీ 216.00 వరకు (ప్యాచెస్‌లో) 28.601 కి॥మీ పొడవునకు డీప్ స్క్రీనింగ్ మరియు స్టాండర్డ్ స్థాయికి కంకరకుషన్ పెంచుటతో పాటు త్రూ కంకర రిన్యువల్.

**సుమారు పని విలువ:** ₹ 5,18,67,166.88, బయాన: ₹ 4,09,340/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 11,800/-, పని పూర్తి చేయు కాలం: 24 (ఇరవై నాలుగు) నెలలు.

3. ప్రకటన నెం. eT-East-WAT-11-2018, తేదీ. 27.04.2018

**పని పేరు:** వాల్తేరు డివిజన్‌లో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు, విజయనగరం వారి పరిధీలో కోరుకొండ (ఇన్)-పొందూరు (ఇన్) & విజయనగరం (ఎక్స్)-డొంకినవలస (ఎక్స్) మధ్య సెక్షన్స్ నందు 30.06.2019తో ముగిసే కాలంనకు సివిల్ జోనల్ పనులు.

**సుమారు పని విలువ:** ₹ 71,69,954/-, బయాన: ₹ 1,43,400/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు.

4. ప్రకటన నెం. eT-East-WAT-12-2018, తేదీ. 27.04.2018

**పని పేరు:** వాల్తేరు డివిజన్‌లో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు, శ్రీకాకుళం రోడ్ వారి పరిధీలో పొందూరు (ఎక్స్) పలాస (ఎక్స్) మరియు నౌపడ (ఎక్స్)-గుణుపూర్ (ఇన్) సెక్షన్ మధ్యన 30.06.2019తో ముగిసే కాలంనకు సివిల్ జోనల్ పనులు.

**సుమారు పని విలువ:** ₹ 78,48,962.30, బయాన: ₹ 1,56,980/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు.

**టెండరు ముగింపు తేదీ & సమయం:** (అన్ని టెండర్లకు) 12.06.2018న 1330 గంటలు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి పదిహేను రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-60/J/18-19

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి




నర్సీపట్నం : మహిళలందరూ స్కిల్‌డెవలప్‌మెంట్ ద్వారా శిక్షణ పొంది ఆర్థికంగా ఎదగాలని నర్సీపట్నం ఎంపిడిఒ కార్యాలయ సూపరిండెంటెంట్ బిహెచ్‌వి.రమణబాబు అన్నారు. శుక్రవారం స్కిల్ పిఎంకెవివై ప్రధానమంత్రి కుశల్ వికాస్ యోజన ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, ఎన్ఎస్‌డిసి(నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌పై మహిళలు, యువతీయువకుల అమ్మ చారిటబుల్, వసుంధర మహిళా గ్రామీణ అభివృద్ధి సంస్థలో టైలరింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడర్‌లో శిక్షణ పొందుతున్న మహిళలు, యువతీయువకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రమణబాబు మాట్లాడుతూ మహిళలందరూ స్కిల్‌డెవలప్‌మెంట్ ద్వారా శిక్షణ పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి ప్రభుత్వం వారితో పాటు మా వంతు సహాయసహకారాలు అందించడానికి దోహదపడతామని తెలిపారు. సంస్థ డైరెక్టర్ ఎస్.వరహాలు మాట్లాడుతూ 2017 అక్టోబర్ 11 నుండి ఉచితంగా టైలరింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడర్ కలిపి మొత్తం 340 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వీరు సొంతంగా బ్యాంక్‌ల ద్వారా రుణలు ఇప్పించుటకు, వారి సొంతంగా అభివృద్ధి చెందటం గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు. 2017-2018లో 340 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, 2018-2019లో 1000 మందికి శిక్షణ ఇవ్వడానికి పిఎంకెవివై అమ్మ చారిటబుల్ ట్రస్ట్, వసుంధర మహిళా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా కోఆర్డినేటర్ రవి, జెఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వివి.రమణమూర్తి, సంస్థ సెక్రటరీ ఎ.జయ, స్కిల్‌డెవలప్‌మెంట్ శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.

## మన కోడి ద్వారా కోళ్ల పంపిణీ



నర్సీపట్నం : నర్సీపట్నం మండలం గురందొరపాలెం, గబ్బాడ గ్రామంలో పశుసంవర్ధకశాఖ వారి మన కోడి పథకం ద్వారా ఎనిమిది ఎస్సీ లబ్ధిదారులకు మన కోడి పథకం కింద ఒక్కొక్క లబ్ధిదారులకి 45 కోడి పిల్లలు, నీటి తొట్టి, మేతతొట్టి, మెస్‌లను శనివారం ఎంపిపి సుకల రమణమ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోడి పిల్లలు గిరిరాజా కోళ్లన్నారు. ఈ జాతి కోళ్లు అధికంగా గుడ్లు పెడతాయన్నారు. రైతులు కోళ్లకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ ఏడి డాక్టర్ గణేష్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, చెట్టుపల్లి పశువైద్యాధికారి డా.అనూష, గురందొరపాలెం గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## బాలలు, గర్భిణీల వివరాలు నమోదు

రావికమతం : ఆజేయపురం, పెదగరువు, రాయిపాడు గ్రామాల్లో ఉన్న ఆరేళ్ల లోపు పిల్లలు, గర్భిణులు, బాలింతల వివరాలను స్థానిక ఐసిడిఎస్ మంగతయారు, సిబ్బంది నమోదు చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో 30 మందికి పైగా పిల్లలు, గర్భిణులు, బాలింతలు ఉన్నారని వారికి సక్రమంగా ఫీడింగ్ అందటం లేదని, ఆ గ్రామంలో అంగన్వాడీ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ గ్రామ మహిళలతో పాటు సిపిఎం నాయకులు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఆందోళన చేసిన నేపథ్యంలో ఈ మేరకు వివరాలు నమోదు చేసే కార్యక్రమం చేపట్టారు. సెంటర్ ఏర్పాటు చేసేందుకు అనువుగా పిల్లలు, గర్భిణులు, బాలింతలు ఉన్నారని, నివేదికను జిల్లా అధికారులకు పంపిస్తున్నట్లు పిఒ తెలిపారు.

## అతిథి గృహ నిర్మాణానికి రూ.25లక్షలు మంజూరు

నాతవరం : నాతవరంలో జెడ్పీ అతిథి గృహం నిర్మాణం కోసం రూ.25లక్షలు మంజూరు కానున్నాయని ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న మండల పరిషత్‌కు చెందిన స్థలంలో దీనిని నిర్మాణం చేసేందుకు గతంలో ఇచ్చిన ప్రతిపాదనలు రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆమోదించారని తెలిపారు. ఇక్కడే అధికారులకు విశ్రాంతి గదులు కూడా నిర్మించనున్నట్లు తెలిపారు.

## గోకులం పథకానికి దరఖాస్తులు

రోలుగుంట : మండలంలోని రైతులు పశుసంవర్ధకశాఖ నూతనంగా ప్రవేశపెట్టిన గోకులం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని పశువైద్యాధికారి డా.అనిల్‌కుమార్ సూచించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామాల్లో రూ.21లక్షలతో నిర్మించే గోకులం వసతి గృహాలకు పదేళ్ల పాటు 0.25 సెంట్ల భూమిని లీజుకు ఇవ్వడానికి రైతులు ముందుకు రావాలని కోరారు. వసతి గృహాల్లో 20 పశువులకు వసతి కల్పించి ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. పూర్తి వివరాలకు స్థానిక పశువైద్య కేంద్రాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు.

## ముఖ్యమంత్రిచే సన్మానం పొందిన పదో తరగతి విద్యార్థిని


దుశ్చరి ఉమశ్రీ

కొయ్యూరు : పదో తరగతి పరీక్షల్లో వైఎన్.పాకల పాఠశాలలో 10/10 గ్రేడ్ పాయింట్లు సాధించిన దుశ్చరి ఉమశ్రీను శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సన్మానించారని ఏటిడబ్ల్యూఒ శ్రీనివాసరావు తెలిపారు. వెలగపూడి సచివాలయంలో ఎస్సీ, ఎస్టీకి చెందిన గిరిజన సంక్షేమశాఖలో చెందిన పదో తరగతి విద్యార్థులను ముఖ్యమంత్రి సన్మానించి అభినందించారన్నారు. మంచి మార్కులతో పాసైతే ప్రభుత్వం ఉన్నత చదువులు చదివించడానికి ముందు ఉంటుందన్నారు. అలాగే ఉమశ్రీ మండల వెలుగు కార్యాలయంలో వచ్చే గురువారం సన్మానిస్తామని తెలిపారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా పాపా హోమ్‌కు వాటర్ ఫిల్టర్ బహుమతి



విశాఖపట్నం: బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్ ఎం.శేషగిరిరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శైలేంద్రసింగ్ మరియు బ్యాంక్ ఆఫ్ బరోడా లోని ఇతర కార్యాలయ సిబ్బంది 100 లీటర్ల ఆర్‌ఓ నీటి ఫిల్టరును వారి ఉద్యోగుల ప్రోత్సాహక మొత్తాన్ని పాపా హోమ్ పిల్లలకు బహుకరించారు. రూ.10,000 చెక్కు కూడా ఇచ్చారు. సిటీ పోలీసు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి ఎం.ఆర్.కె.రాజు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారు బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బందిని వారి ప్రోత్సాహిక నిధుల నుండి పాపా హోమ్ పిల్లలకు తాగునీరు ఆర్‌ఓ ఫిల్టర్‌ను బహుకరిం చినందుకు అభినందించారు. ఎం.శేషగిరిరావు మాట్లాడుతూ రీజనల్ సిబ్బంది వారికి వచ్చిన డబ్బును వెచ్చించి పిల్లలకు కావాల్సిన ప్లాంట్ ఇచ్చినట్లు తెలిపారు. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శైలేంద్ర సింగ్ మాట్లాడుతూ పిల్లలకు చదువు కొరకు ఆర్థిక సహాయం చేస్తామన్నారు. పాపాహోమ్ పి.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, రాజ్యలక్ష్మి, లింగేశ్వర రావు, వేగి సూర్యనారాయణ పాల్గొన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా నుండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాకపాడు దళితులను భయకంపితులను చేశారు

### దోషులను శిక్షించాలని దళిత సంఘాల డిమాండ్


ఇతర కులస్థులు ధ్వంసం చేసిన రాజీవ్‌గాంధీ విగ్రహం


గ్రామస్థులతో మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

నర్సీపట్నం : వాకపాడు దళిత కాలనీలోకి 3వ తేదీ రాత్రి గ్రామంలోని వేణు తదితర ఇతర కులస్థులు విద్యుత్ నిలిపివేసి చొరబడి ఇళ్లు ధ్వంసం చేసి మహిళలను మానసిక హింసకు, అవమానాలకు భయభ్రాంతులకు గురి చేశారు. విషయం తెలుసుకున్న డిహెచ్‌పిఎస్, డికెఎస్ఎస్, ఏఐఎంఎస్, మాలమహానాడు నాయకుల బృందం గ్రామాల్లో సందర్శించారు. గ్రామస్థులతో కలిసి ఎస్.రాయవరం పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేశారు. పోలీసు పికెటింగ్ కొనసాగించాలని,వీధిలైట్లు వేయించాలని, అధికారులు గ్రామాన్ని సందర్శించాలని డిమాండ్ చేశారు. గ్రామస్థులతో కలిసి వారు విలేకరులతో మాట్లాడారు. వారి ఇళ్లనూ, వారి ఏరియాను దాటి రాత్రివేళల్లో పెద్ద నేరంగా పరిగణించాలని కోరుతున్నామన్నారు. రాజ్యాంగ నిర్మాత, రాజ్యాంగంపై అనుచితవ్యాఖ్యలు చేసి రాజీవ్‌గాంధీ బొమ్మను ధ్వంసం చేయడంపై అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. ఇంటి దడి, ఇంటిపై కమ్మలు, పెంకులు, వీధిలైట్లు ధ్వంసం చేసి భీభత్సం చేసి మహిళలను హింసించడం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు, డిహెచ్‌ఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు పరివాడ రాంబాబు, మాటూరి చిన్నారావు, చిట్ల చలపతిరావు, మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు పోతల నాగేశ్వరరావు, లింగరాజుపాలెం సురేష్, చంద్రరావు, గణేష్, ఏఐఎంఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## ఔషధ పరిశ్రమలకు ఉత్తమ యాజమాన్య అవార్డులు

### అవార్డులు అందుకున్న వసుధ, విష్ణు



పరవాడ : మేడే సందర్భంగా రాష్టం లోని మూపై ఆరు ఔషధ పరిశ్రమలలో ఉత్తమ యాజమాన్య అవార్డు కోసం ఎంపిక చేయగా వాటిలో విశాఖ జిల్లా పరవాడ మండలం లోని జవహర్‌లాల్‌నెహ్రూ పార్మాసిటిలో గల వసుధా పార్మాకెమ్ లిమిటెడ్, విష్ణు కెమికల్స్ ఔషధ పరిశ్రమలు ఎంపిక చేసి మేడే రోజున విజయవాడలో జరిగిన సభలో ఉత్తమ యాజమాన్య అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కార్మికశాఖ మంత్రి పితాని సత్యనారాయణ చేతుల మీదగా వసుధా పార్మాకెమ్ పరిశ్రమ డైరక్టర్ ప్రసాద్ రాజు, విష్ణు కెమికల్స్ వైస్ ప్రెసిడెంట్ కమాలాకర్ అవార్డులు అందుకున్నారు. ఈ అవార్డు ఎంపిక చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, కార్మికశాఖ మంత్రి పితాని సత్య నారాయణకు పెందుర్తి శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తికి పరిశ్రమలు యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేశారు.

EDUCATION
డిగ్రీ రెగ్యులర్ లేదా డిస్టెన్స్‌లో చదివి డిస్కంటిన్యూ అయిన వారికి ఒకే సంవత్సరంలో డిగ్రీ పూర్తి.
AU డిస్టెన్స్ (పాస్ గ్యారంటీ కోచింగ్/గైడెన్స్)
BA/B.Com/B.Sc/MA/M.Com/M.Sc., Diploma/B.Tech/10th/Inter
98487 21118
99850 71118

## గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ

**- ఏఎస్పి అరీఫ్ హఫీజ్**
**- వరుణ్ మోటార్స్‌లో మెకానిక్‌లో శిక్షణ, ఉపాధి**


మాట్లాడుతున్న ఏఎస్పీ

నర్సీపట్నం : గిరిజన యువతకు మోటార్ మెకానిక్ రంగంలో నైపుణ్య శిక్షణ ఇచ్చి తద్వారా వారికి ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు నర్సీపట్నం సహాయ పోలీసు సూపరింటెండెంట్ కె. అరీఫ్ హఫీజ్ తెలిపారు. శనివారం స్థానిక వరుణ్ మోటార్స్ కంపెనీలో కృష్ణదేవిపేట ప్రాంతంలోని గ్రామాలకు చెందిన గిరిజన యువకులకు నైపుణ్య శిక్షణ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ఉపాధి అవకాశాల పట్ల సరియైన అవగాహన లేకపోవడం మూలంగా నైపుణ్యం గల గిరిజన యువత నిర్వేదానికి లోనై సంఘ వ్యతిరేక శక్తుల మాటలకు మోసపోతున్నారని అన్నారు. అటువంటి వారిని గుర్తించి వారిలో దాగివున్న నైపుణ్యానికి తగినట్లు శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈరోజు 24 మంది యువతకు మోటార్ మెకానిక్ లో శిక్షణనిస్తున్నట్లు చెప్పారు వారిలో 13 మంది ఆదిమ గిరిజన తెగలవారు ఉన్నారన్నారు. వీరికి శిక్షణ ఇవ్వడమే కాకుండా నైపుణ్యం కనబరిచిన వారికి కంపెనీలో ఉద్యోగం కూడా ఇస్తారన్నారు. మిగిలిన యువతకు మెకానిక్ సామాగ్రి అందజేసి స్వయం ఉపాధికి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. వీరందరికీ ఎల్ ఎల్ ఆర్ ఇస్తున్నారని, తరువాత లైసెన్సు కూడా ఇస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ పివిబి ఉదయ్ కుమార్, జి.వి. రాజమౌళి, ఏఎస్ఎమ్ శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్లు రమేష్, దామోదర్ నాయుడు పాల్గొన్నారు.

**మహారాజశ్రీ విజయనగరం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు**

**OS No.451/2016**

కుసుమంచి శారీ సెంటర్ Represented by its Proprietor
శ్రీమతి కుసుమంచి శ్యామల

Vs.

మహేష్ సిల్క్ పేలస్ Represented by its Proprietor ఆంధ్ర నాగేశ్వరరావు

**నోటీసు**

To
మహేష్ సిల్క్ పేలస్ Represented by its Proprietor ఆంధ్ర నాగేశ్వరరావు, s/o సాంబశివరావు, డో.నెం.9-7-51, ఈస్ట్ బల్లివీధి, విజయనగరం.

పై వాది తనకు రావలసిన సొమ్మును రాబట్టుకునే నిమిత్తం పై కోర్టులో పై దావా వేసియుంటిరి. పై దావాలో కోర్టువారు ఎన్ని సమాన్లు పంపినను మీకు అందకపోవుటచే ఇందుమూలంగా తెలియజేయడమైనది. పై నెంబరు గల దావా తేది : **07-05-2018**న మీ హాజరు నిమిత్తం ఉన్నది. కావున సదరు తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు గాని మీ తరుపున వకీలుగారు గాని హాజరై మీకు గల అక్షేపణలు ఉన్న యెడల తెలుపవలెను. లేనిచో మీ పరోక్షమందు కేసు విచారించబడును.

**పి.వి.గణేష్**, Advocate & Notary,
కొత్త అగ్రహారం, 1st Lane, విజయనగరం, సెల్ : **9848438506**
వాది తరుపున అడ్వకేట్

**మహారాజశ్రీ గౌరవనీయులైన 13వ అదనపు జిల్లా జడ్జి**
**గాజువాక**
**O.S.No.41/2017**

**Between:**
కె.కార్తికేయన్ ... వాది
మరియు:
జి.యస్.ఆర్. వర్మ అండ్ అనదర్ ... ప్రతివాదులు

**1 మరియు 2వ ప్రతివాదులకు నోటీసు**

**To,**
**D1-** గణపతిరాజు సీతారామ వర్మ
S/o. సీతారామరాజు
R/at డోర్ నెం: 72-2-17/9,
1st ఫ్లోర్, షర్ట్యాన్ షారాడైజ్ అపార్టుమెంట్
6th వీధి, బాబునగర్,
రాజమహేంద్రవరం,
ఈస్టు గోదావరి (జిల్లా).
**D2 -** పెనుమత్స శ్రీనువాసవర్మ
S/o. పి.వి.యస్.యన్.రాజు,
R/at డోర్ నెం: 72-2-17/9,
1st ఫ్లోర్, షర్ట్యాన్ షారాడైజ్ అపార్టుమెంట్
6th వీధి, బాబునగర్,
రాజమహేంద్రవరం,
ఈస్టు గోదావరి (జిల్లా).

ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా పై కేసులో 1 మరియు 2వ ప్రతివాదులైన మీ హాజరు నిమిత్తం **తేది:14-06-2018కి** వాయిదా వేసియున్నారు. కావున యీ ప్రకటన నోటీసుగా భావించి పైతేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం **గం॥ 10-30లకు** స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై వాదన చేసుకొనవలెను. లేనిచో పై కేసులో మీకు వాదన లేదని భావించి మీ పరోక్షమున తీర్మానించడమగును.

**By Order** **Sd/-**
కె.వి.స్వామి, అడ్వకేట్
డోర్ నెం:26-46-2/1,
చైతన్యనగర్, పాత గాజువాక,
విశాఖపట్నం-26.
ఫోన్ : 0891-2755935
9948295935.

**మహారాజశ్రీ గౌరవనీయులైన 13వ అదనపు జిల్లా జడ్జి**
**గాజువాక**
**E.P. No.20/2017 in O.S.No.53/2016**

**Between:**
వి.శ్రీనివాసులు ...D.Hr/Plaintiff
మరియు:
జి.యస్.వర్మ వగైరాలు ...J.Drs/Respondents

**నోటీసు**

**To,**
**J.Dr/RESPONDENT No.2**
పెనుమత్స శ్రీనువాసవర్మ
S/o. పి.వి.యస్.యన్.రాజు,
R/at డోర్ నెం: 72-2-17/9,
1st ఫ్లోర్, షర్ట్యాన్ షారాడైజ్ అపార్టుమెంట్
6th వీధి, బాబునగర్,
రాజమహేంద్రవరం,
ఈస్టు గోదావరి (జిల్లా).

ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా పై కేసులో 2వ **J.Dr/Respondent** అయిన మీ హాజరు నిమిత్తం **తేది:20-06-2018కి** వాయిదా వేసియున్నారు. కావున యీ ప్రకటన నోటీసుగా భావించి పైతేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం **గం॥ 10-30లకు** స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై వాదన చేసుకొనవలెను. లేనిచో పై కేసులో మీకు వాదన లేదని భావించి మీ పరోక్షమున తీర్మానించడమగును.

**By Order** **Sd/-**
కె.వి.స్వామి, అడ్వకేట్
డోర్ నెం:26-46-2/1,
చైతన్యనగర్, పాత గాజువాక,
విశాఖపట్నం-26.
ఫోన్ : 0891-2755935
9948295935.

**మహారాజశ్రీ గౌరవనీయులైన 13వ అదనపు జిల్లా జడ్జి**
**గాజువాక**
**E.P. No.19/2017 in O.S.No.52/2016**

**Between:**
కె.మాధవి వగైరాలు ...D.Hr/Plaintiff
మరియు:
పి.శ్రీనువాసవర్మ వగైరాలు ...J.Drs/Respondents

**నోటీసు**

**To,**
**J.Dr/RESPONDENT No.2**
పెనుమత్స శ్రీనువాసవర్మ
S/o. పి.వి.యస్.యన్.రాజు,
R/at డోర్ నెం: 72-2-17/9,
1st ఫ్లోర్, షర్ట్యాన్ షారాడైజ్ అపార్టుమెంట్
6th వీధి, బాబునగర్,
రాజమహేంద్రవరం,
ఈస్టు గోదావరి (జిల్లా).

ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా పై కేసులో 2వ J.Dr/Respondent అయిన మీ హాజరు నిమిత్తం **తేది:20-06-2018కి** వాయిదా వేసియున్నారు. కావున యీ ప్రకటన నోటీసుగా భావించి పైతేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం **గం॥ 10-30లకు** స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై వాదన చేసుకొనవలెను. లేనిచో పై కేసులో మీకు వాదన లేదని భావించి మీ పరోక్షమున తీర్మానించడమగును.

**By Order** **Sd/-**
కె.వి.స్వామి, అడ్వకేట్
డోర్ నెం:26-46-2/1,
చైతన్యనగర్, పాత గాజువాక,
విశాఖపట్నం-26.
ఫోన్ : 0891-2755935
9948295935.

జోరుగా .. హుషారుగా..

## ప్రజా సమస్యలు తెలుసుకుంటూ

# సంఘీభావ యాత్ర

గోపాలపట్నం: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న ప్రజాసంకల్పయాత్రకు సంఘీభావంగా.. విశాఖలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆ పార్టీ జాతీయ కార్యదర్శి ఎంపీ విజయసాయిరెడ్డి నగరంలో చేపట్టిన సంఘీభావ యాత్ర శనివారం నాల్గవ రోజుకు చేరుకుంది.

అనుకున్న ప్రకారమే ఇప్పటికి గాజువాక నియోజకవర్గం పూర్తిగా పర్యటించిన ఆయన శనివారం నాడు విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో కొంత మేర పాదయాత్ర చేసి పెందుర్తి నియోజకవర్గంలో ప్రవేశించారు. ఆయన పాదయాత్ర ఆధ్యంతం జోరుగా, హుషారుగా సాగుతోంది. ఎక్కడికక్కడ స్థానిక సమస్యల ను ప్రస్తావిస్తూ వాటికి పరిష్కార సూచనలు చేస్తూ ముందుకు నడుస్తున్న విజయసాయిరెడ్డి యాత్రలో



స్థానికులు ఆయనకు నిరాజనాలు పుకుతున్నారు. నగరం పట్ల, నగర సమస్యల పట్ల పూర్తి అవగాహనతో ఆయన చేస్తున్న ప్రసంగాలు ప్రజల ను ఎంతగానో



ఆకట్టుకుంటున్నాయి.

ఈ పాదయాత్రలో ఆయన మాట్లాడుతూ..గత నాలుగేళ్ల పానలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు నారా లోకేష్ 3 లక్ష ల కోట్ల రూపాయలు అవినీతికి పాడ్డారని, అన్ని వర్గాలను టీడీపీ సర్కార్ మోసం చేసిందంటూ ఆరోపించారు. నగరానికి సంబంధించిన అంశాల ను పార్లమెంట్లో లెవనెత్తి వాటిని పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేశానన్నారు. ఇక్కడ కాలుష్యం వెదజ్లుతున్నటువంటి కొన్ని సంస్థున్నాయని, వాటిని నిరోధించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే తాను కానీ తమ పార్టీ కాని పరిశ్రమల అభివృద్ధికి వ్యతిరేకం కాదన్నారు.

కానీ అభివృద్ధితో పాటు కాలుష్యాన్ని నివారించే చర్యులు తీసుకోవాన్నదే వైఎస్ జగన్ ఉద్దేశమని తెలిపారు.గత నాలుగేళ్లుగా అధికారంలో ఉన్న చంద్రబాబు ఒక్క ఇళ్లు కూడా కట్టించిన పాపాన పోలేదన్నారు. ఎక్కడో కట్టినా కేవలం పచ్చ తమ్ముళ్లకే ఆయన లబ్ధి చేకూర్చారన్నారు. రాష్ట్రంలోనే అధికంగా విశాఖలో కుంభకోణాలు జరిగాయని ఆయన అన్నారు. వాటిల్లో తెలుగు దేశం పార్టీ నాయకులు ఎంత తిన్నారో తేలాల్సి ఉందన్నారు. వైఎస్సార్ అందించిన జనరంజకమైన పాలన మళ్లీ రావాలంటే జననేత వైఎస్ జగన్‌ను సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతె%నా ఉందని ఆయన అన్నారు. జగన్ కు మద్దతు నిచ్చి రాష్ట్ర పురోభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన పిలుపు నిచ్చారు.

నాల్గవ రోజు యాత్ర పెందుర్తి నియోజకవర్గ పరిధిలోని గవర జగ్గరాజుపాలెంలో ప్రారంభమై, సత్తివానిపాలెం, కోట నరవ,నరవ హైస్కూల్, భగత్ సింగ్ నగర్, సాయిరాం నగర్, ఆర్.ఆర్.వెంకటాపురం మీదుగా కొత్తపాలెం వరకూ సాగింది. శనివారం సాయంత్రం ఎల్.జి.పాలిమర్స్ ,నాయుడుతోట, వేపగుంట, అప్పన్నపాలెం, సింహాద్రి ఆసుపత్రి, ప్రహ్లాదపురంలో ఈ యాత్ర సాగుతుంది. శనివారం నాటి యాత్ర 57, 66, 68, 69, 72 వార్డులో సాగింది. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు విశాఖ పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ డాక్టర్ మళ్ళ విజయప్రసాద్,

విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఏ తైనాల విజయకుమార్, అనకాపల్లి పార్లీమెంటరీ పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్ నాథ్, పెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త అదీప్ రాజు, వార్డు అధ్యక్షులు దాడి నూకరాజు, దొడ్డి కిరణ్, సమన్వయ కర్తు కోలా గురువులు , సత్తి రామకృష్ణా రెడ్డి, సిఇసి సభ్యులు కంపా హనోక్, శ్రీకాంత్ రాజు, అదనపు కార్యదర్శి దివాకర్ , రవిరెడ్డి, నాయకులు వాసు గౌడ్, రామన్న పాత్రుడు, బరకత్ అలీ తదితరలు పాల్గోన్నారు.

## పార్టీ విధానాలకు కట్టుబడిఉంటా


### జగన్‌తోనే ప్రత్యేక హోదా, విభజన హామీలు సాధ్యం

### వైకాపాలో చేరిన మాజీ ఎమ్మెల్యే కన్నబాబు రాజు



కృష్ణా : విశాఖ జిల్లా యలమంచిలి మాజీ ఎమ్మెల్యే కన్నబాబు రాజు, ఆయన కుమారుడు, విశాఖ డీసీసీబీ చైర్మన్ సుకుమార్ వర్మలు టీడీపీని వీడి శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. కృష్ణా జిల్లా పెడన నియోజక వర్గంలో పాదయాత్ర చేస్తున్న వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, జననేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని వారు కలిసి పార్టీలో చేరారు. వారికి వైఎస్ జగన్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ డీఎస్ఎన్ రాజు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రాజు, మండలి ప్రధాన కార్యదర్శి శంకర్ రావులతో పాటు వెయ్యి మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. కన్నబాబు విశాఖపట్నం జిల్లా యలమంచిలి ఎమ్మెల్యేగా రెండు సార్లు పనిచేశారు. 2014 ఎన్నికల ముందు ఆయన టీడీపీలో చేరారు.

ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే ఏపీకి ప్రత్యేక హోదా సాధ్యమన్నారు. రాజన్న రాజ్యం రావాలంటే వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. అందుకోసం తాను సైనికుడిలా పనిచేస్తానని చెప్పారు.



**విశాఖలో రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సంఘీభావ యాత్రకు మద్దతు తెలియజేసేందుకు వచ్చిన నగిరి ఎమ్మెల్యే ఆర్.కే. రోజా 66వ వార్డులో పర్యటించారు. అనంతరం వార్డు అధ్యక్షుడు కిరణ్ నివాసానికి చేరుకున్నారు. తన నివాసానికి విచ్చేసిన ఎమ్మెల్యే రోజాను గజమాలతో సత్కరిస్తున్న 66వ వార్డు అధ్యక్షుడు దొడ్డి కిరణ్ దంపతులు.. రోజాతోపాటు నగర మహిళాధ్యక్షురాలు గరికిన గౌరి, తదితర మహిళలు ఉన్నారు.**

## 12న సమ్మర్ కూల్ ఎక్స్‌పో - మామ్స్ రాక్ ఈవెంట్

విశాఖ సిటీ : వీరుమామ వీ-టీం ఈవెంట్స్ నేతృత్వంలో సీఎంఆర్ షాపింగ్ మాల్ మరియు స్వాతి ప్రోమోటర్స్ సంయుక్తంగా విశాఖలో మొట్ట మొదటి సారిగా సమ్మర్ కూల్ ఎక్స్పో మరియు అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 12న ప్రత్యేక కార్యక్రమాలు వుడా ఛిల్డ్రన్స్ ఎరీనా (వుడా ఛిల్డ్రన్ థియేటర్)లో నిర్వహిస్తున్నామని వీ-టీం సీఈఓ వీరుమామ తెలిపారు.




ఉదయం 9 గంటలకు విశాఖ వాసులను అలరించేలా సమ్మర్ కూల్ ఎక్స్పో పేరిట ఈ సీజన్ కు సంబందించిన అన్ని వస్తువులను సరసమైన ధరలకు అందించే విధంగా ఎక్స్పో ప్రారంభం అవుతుందని అన్నారు. ముందుగా వచ్చిన మూడువేల మందికి ఉచితంగా స్క్రాచ్ కార్డులు ఇచ్చి బహుమతులు అందిస్తామని, ప్రవేశం ఉచితం అని స్వాతి ప్రమోటర్లు మేనేజింగ్ డైరెక్టర్ మేడపాటి కృష్ణా రెడ్డి తెలిపారు. తర్వాత ఆంధ్ర ప్రదేశ్‌లోనే అతిపెద్ద కిట్టి అయినా వైజాగ్ కిట్టి మదర్స్ కిట్టి పేరుతో వినూత్న కార్యక్రమాలను చేపడుతుందని, ఇందులో భాగంగా సలాడ్ కాంటెస్ట్‌ను నిర్వహిస్తున్నం అని సథరన్ కాలేజీ డైరెక్టర్ సతీష్ పొన్నం తెలిపారు. సాయంత్రం మమ్స్ రాక్ పేరిట మాతృ దినోత్సవానికి స్వాగతం పలుకుతూ తల్లి యొక్క విశిష్టత ను తెలియచెప్పేలా వాక్ విత్ మామ్, అమ్మతో సెల్ఫీ లాంటి పోటీలతో పాటు టీవీ చానెల్స్ లో పేరుగాంచిన డాన్స్ పెర్ఫార్మన్స్ ఉంటాయ అన్నారు. ఈ కాంటెస్ట్‌లో పాల్గనే వారు 9000594866 నెంబర్‌కు సంప్రదించాలి అని సురక్ష హాస్పిటల్స్ ఎండీ రఘు తెలిపారు. 75 ఏళ్ళు దాటిన మాతృమూర్తులకు సన్మాన కార్యక్రమం కలశాలతో ఉంటుంది అని, అలాగే ఈ కార్యక్రమానికి రేసుగుర్రం, దూకుడు, జులాయి ఫేమ్ ప్రగతి విచ్చేయనున్నారని ని జెవెల్ వన్ లక్ష్మణ్ తెలిపారు. మొట్టమొదటి సారిగా వినియోగదారుడు కారులో ప్రయాణం బేరం ఆడుకునే విధంగా ఒక సరికొత్త అప్ రైట్ క్యాబ్స్‌ను ఆ రోజు ప్రవేశపెట్టబోతున్నాం అని అలాగే తల్లులకు ఉచితంగా ఆ రోజు రైడ్ ఇవ్వబోతున్నాం అని, వీటితో పాటు ఎన్నో బహుమతులు కూడా ఇవ్వబోతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంట శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లాలం భవాని భాస్కర్, పాయకరావు పేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత, జాయింట్ కలెక్టర్ సృజన తదితర నగరానికిచెందిన పలువురు అతిధులు హాజరౌతారని ఈ కార్యక్రమానికి విశాఖ ప్రజలు అంతా విచ్చేసి ఆనందింటాల్సిందిగా వీ-టీం సీఈఓ వీరుమామ తెలిపారు.

## భవిష్యత్తులో మరిన్ని పతాకాలు వస్తాయి

న్యూఢిల్లీ : బ్యాడ్మింటన్‌లో భారత సత్తాను ప్రపంచానికి చాటిన సైనా నెహ్వాల్, పీవీ సింధూలను ఫిక్కీ మహిళా విభాగం గోల్డెన్ గర్ల్స్ ఆఫ్ బాడ్మింటన్ పేరుతో ఘనంగా సన్మానించింది. వారిని ఉన్నత స్థానానికి తీసుకురావడానికి కారణమైన పుల్లెల గోపీచంద్‌ను సైతం నిర్వాహకులు సన్మానించారు. ఈసందర్భంగా పుల్లెల మాట్లాడుతూ సైనా, సింధూ ఇద్దరూ వజ్రాల్లాంటి వారని, తన దృష్టిలో ఇద్దరూ ఒక్కటేనని పేర్కొన్నారు. భవిష్యత్తులో భారత్‌కు బాడ్మింటన్‌లో మరిన్ని పతకాలు వస్తాయని అన్నారు. సింధూ హార్డ్ వర్కర్ అని, సైనా ఎనర్జీ అమోఘమని గోపీచంద్ కితాబిచ్చారు. జీవితంలో విజయం సాధించిన మహిళలను మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరముందని అందుకే ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పింకీరెడ్డి తెలిపారు. అనంతరం బాడ్మింటన్‌లో తమ అనుభవాలను సైనా, సింధూ వారితో పంచుకున్నారు. రియో ఒలంపిక్స్‌లో బాడ్మింటన్ పతకం వచ్చిందని, రానున్న ఒలింపిక్స్‌లో మరిన్ని పతకాలు వస్తాయని వారు మీడియాకు చెప్పారు. ఖాళీ సమయంలో కుటుంబ సభ్యులతో గడపటంతో పాటు సినిమాలు చూస్తానని సింధూ తెలిపారు. సైనా మాట్లాడుతూ తనకు బాలీవుడ్ చిత్రాలంటే పిచ్చంటూ ముచ్చటించారు.






## సంఘీభావ యాత్రను విజయవంతం చేద్దాం

- వార్డు సమస్యలు గుర్తించండి
- వార్డు వైకాపా కుటుంబ సభ్యులంతా హాజరుకావాలి
- 37వ వార్డు వైకాపా అధ్యక్షుడు బొడ్డేటి నాగేశ్వరరావు



విశాఖ సిటీ : గ్రేటర్ విశాఖ పరిధిలో ఉన్న 72 వార్డులలో ప్రజా సమస్యలపై స్పందిస్తూ ఆ సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు, వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిర్విరామంగా చేపడుతున్న ప్రజా సంకల్ప యాత్రకు సంఘీభావంగా విశాఖలో రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి చేస్తున్న సంఘీభావ యాత్రను విజయవంతం చేయాలని 37వ వార్డు వైకాపా అధ్యక్షుడు బొడ్డేటి నాగేశ్వరరావు (నాగు), వార్డు మహిళా నాయకురాలు బొడ్డేటి అనూరాధ కోరారు. శనివారం వార్డులోని బొడ్డేటి నాగు నివాసంలో వార్డు నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 7 సోమవారం ఉత్తర నియోజకవర్గం 37వ వార్డులో విజయసాయిరెడ్డి చేస్తున్న సంఘీభావ యాత్రలో వార్డు సమస్యలను గుర్తించి ఆయనకు తెలియజేయవలసినదిగా కోరారు. గడచిన కొన్ని సంవత్సరాలుగా గ్రేటర్ ఎన్నికలు నిర్వహించడం లేదని, గ్రేటర్ అభివృద్ధి కుంటుపడడంతో పాటు వార్డు సమస్యలు అధికంగా ఉన్నాయని, దీంతో పాలన అస్తవ్యస్తంగా ఉందని అన్నారు. చంద్రబాబు ఓటమి భయంతోనే గ్రేటర్ ఎన్నికలు నిర్వహించడం లేదని నాగు అన్నారు. కనుక వార్డులో ఉన్న వైకాపా కుటుంబ సభ్యులంతా సంఘిభావ యాత్రను విజయవంతం చేయాలని వార్డు సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలమరశెట్టి గోపి, కాండ్రేగుల శివ అప్పారావు, వార్డు ఎస్సీ సెల్ నాయకుడు పూనకాల గణేష్, శ్రీను, మహిళా ప్రెసిడెంట్ పద్మ, పి. గణేష్, గెలాక్సీ శ్రీను, చిన్న, చోటా వెంకటేష్, ప్రసాద్, మధు మోహన్, కుమార్, గిరి, సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com

# ఈ-సేవా మరియు మీ-సేవా కేంద్రాల వారికి శిక్షణా తరగతులు



విశాఖపట్నం : ఈ నెల 7వ తేదీ నుండి అన్ని ఆన్ లైన్ సర్వీసులు క్రొత్త డ్రైవింగ్ లైసెన్సులు, లైసెన్సుల రెన్యూవల్స్, డుప్లికేట్లు, చిరునామా మార్పు, బ్యాడ్జిలు, లైసెన్సు ఎండార్సుమెంట్లు మొదలగు సర్వీసులు ఈ సేవా మరియు మీ సేవా కేంద్రాలలో చేయాలని రవాణా శాఖ కమీషనర్ వీడియో కాన్ఫేరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆ ఆదేశాలు మేరకు ఈ-సేవా మరియు మీ సేవా కేంద్రాల ఉద్యోగులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ తరగతులు ఉప రవాణా కమీషనర్ ఎస్. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ప్రజల సౌలభ్యం కొరకు పైన తెలిపిన పనులు అన్ని కూడా ఈ-సేవా మరియు మీ సేవా కేంద్రాలలో చేసుకోవచ్చున్నారు. ఈ-సేవ మరియు మీ సేవా కేందాలలో పనిచేసే సిబ్బంది ప్రజలతో మర్యాదగా మెలగాలి, ఏదేని సమస్య ఉన్న యెడల కార్యాలయ సిబ్బందిని సంప్రదించవచ్చునని తెలిపారు. కావున ప్రజలందరూ వివిధ పనుల కొరకు మా కార్యాలయానికి రానవ్వసరంలేదని మీకు దగ్గరలో ఉన్న ఈ -సేవా లేదా మీ సేవా కేంద్రాలలో మీ పనులు పూర్తిచేసుకోవచ్చనని ఈ సందర్భంగా తెలియచేశారు.

# 7న అంబేద్కర్ జయంతి మహోత్సవాలు

అమలాపురం : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 127వ జయంతి మహొత్సవాలు సమతా భారతి - అమలాపురం వారి ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన స్థానిక నల్లవంతెన వద్ద అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో ఘనంగా నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్వాతంత్రోద్య మంలో భారతావనిని బ్రిటీష్ పాలకుల కబంద హస్తాల నుంచి విడిపించి స్వాతంత్ర్య సాధనతో స్వేచ్ఛా భారతావనిని ఆవిష్కరించుకోవడంలో కృషి చేసిన ప్రతీ నాయకుడిని జాతీయ నాయకుడుగా గుర్తించి పూజిస్తున్న ఈ మహొన్న త దేశానికి రాజ్యాంగాన్ని అందించిన జాతీయ నాయకులలో ఒకరైన బాబా సాహెబ్ అంబేద్కర్ మహాశయులను కూడా అందరం ఎంతో అభిమానించుకుంటున్నామని అన్నారు. దేశంలో అన్ని వర్గాలను సమ న్యాయం చేసే మహొన్నత వ్యక్తి, అందరి వాడు అంబేద్కర్ అని అన్నారు. అయితే ఇటీవల కాలంలో కులాల వారీగా నాయకులను విభజించుకుంటూ జాతి నాయకు నిగా ముద్రవేయడం సరికాదని, అందరం స్వేచ్ఛావాయువులను పీలుస్తున్నామంటే ఆనాటి ఆ మహనీయులు త్యాగ పోరాట ఫలాలను ప్రతీ వ్యక్తి గుర్తెరిగాలనే సదాశయంతో అంబేద్కర్ ఒక జాతి నాయకుడే కాదని, జాతీయ నాయకుడని నినాదంతో ఈ జయంతి మహొత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ జిల్లా జడ్జి మోర్త రామ్‌దాస్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథులుగా పుదుచ్చేరి మంత్రి మల్లాడి కృష్ణారావు, మాజీ మంత్రులు ముద్రగడ పద్మనాభం, పినిపే విశ్వరూప్, అమలాపురం ఎంపీ పండుల రవీంద్రబాబు, మాజీ ఎంపీ జి.వి.హర్షకుమార్, ఎమ్మెల్యే అయితాబుత్తుల ఆనందరావు, ఎమ్మెల్సీలు పిల్లి సుభాష్‌చంద్ర బోస్, కె.రవికిరణ్‌వర్మ, మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి, మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల గణేష్, ఆల్డా ఛైర్మన్‌యాళ్ల దొరబాబు, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆకుమర్తి చిన్నమాదిగతో పాటు గౌరవ అతిథులు, ఆత్మీయ అతిథులు, ప్రముఖులు హాజరవుతారని వారు తెలిపారు. ఈ అంబేద్కర్ జయంతి మహొత్సవాన్ని విజయవంతం చేసేందుకు అంబేద్కర్ వాదులు, అభిమానులు, దళితులతో పాటు అన్ని వర్గాల ప్రజలూ హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# జగన్‌కు మద్దతుగా 13వ తేదీ నుండి పాదయాత్రలు

## వైసిపి చోడవరం కోఆర్డినేటర్ కరణం ధర్మశ్రీ



రోలుగుంట: ఈ నెల 13వ తేదీతో వైయస్. జగన్ చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర 2వేల కిలో మీటర్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో జగన్‌కు సంఘీభావంగా మండలంలో సంఘీ భావ పాదయాత్ర చేస్తున్నామని చోడవరం నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ కరణం ధర్మశ్రీ అన్నారు. రోలుగుంటలో శనివారం వైయస్సార్ పార్టీ నాయకులు, బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ రోలుగుంట మండలం జెపి.అగ్రహారం నుండి ఉదయం 7.30గంటలకు పాదయాత్ర ప్రారంభిస్తామన్నారు. జెపి.అగ్రహారం, కుసర్ల పూడి, జానకిరాంపురం, కొమరవోలు, రోలు గుంట, బోగాపురం, కంచుగుమ్మల మీదుగా రాత్రికి కొత్తకోట చేరుకుంటుందని తెలియ జేశారు. కావున వైసిపి కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు మడ్డు అప్పలనాయుడు, నాయకులు వెంకట రావు, శెట్టి సత్యనారాయణ, వై.శ్రీనివాస్, అన్ని పంచాయతీలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ యోగా పోటీలకు జ్యోష్ణవి పయనం



నెల్లూరు : ప్రపంచ యోగా ఛాంపియన్ వై.జ్యోష్ణవి జిల్లా కలెక్టరు ముత్యాలరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. 2016లో ప్యారీస్, 2017లో వియత్నాంలో జరిగిన ప్రపంచ యోగా పోటీల్లో ఆమె ఛాంపియన్‌గా నిలిచారు. ఆయా విజయాలను ఆమె కలెక్టరుకు తెలియజేశారు. ఈ నెలలో అర్జెంటీనాలో జరిగే ప్రపంచ ఛాంపియన్ పోటీలకు బయలు దేరుతున్నానని ఆమె ముత్యాల రాజుకు తెలిపారు.

# ఘనంగా దడాల రమణయ్య వర్ధంతి

యానాం : ప్రప్రథమ పరిపాలనాధికారి, స్వాతంత్ర సమరయోధుడు దడాల రమణయ్య వర్ధంతిని యానాంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం పరిపాలనాధికారి కర్యాలయం ఎదుటగల రమణయ్య (రఫేల్) నిలువెత్తు కాంస్య విగ్రహానికి ఇన్‌ఛార్జి పరిపాలనాధికారి మున్సిపల్ కమీషనర్ జి. గౌరీసరోజ ప్రభుత్వ ఆసుపత్రి డిడి ఎంవిఎస్ ప్రసాద్, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫ్రెంచి పాలన నుండి పుదుచ్చేరి విమోచనకు పోరాటం చేసిన దడాల రమణయ్య జీవిత విశేషాలను విద్యార్థులు వివరించారు. నివాళులర్పించినవారిలో పరిపాలనాధి కారి కార్యాలయం సూపరింటెండెంట్ పి. సూర్యనారాయణ, ఎర్రగుంట వెంకటేశ్వరరావు, కె. నారద, పలువురు నాయకులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

పెద్దాపురం : ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ తగదని శ్రద్ధతో ఆరోగ్యం కాపాడుకోవాలని వియజవాడ ఉపాదికల్పన రీజనల్ కార్యాలయం నుండి వచ్చిన స్పెలిస్టు శివరామ్ అన్నారు. పెద్దాపురం పట్టణం మహిళా సమాఖ్య కార్యాలయంలో స్వయం శక్తి మహిళా గ్రూపు సభ్యులకు శిక్షణలో భాగంగా ఆయన మాట్లాడారు. అనారోగ్యం వచ్చినపుడు వెంటనే తగిన శ్రద్ధతో చికిత్స చేయించుకోవాలని, అశ్రద్ధ వలన అదిముదిరి ప్రమాదానికి దారి తీస్తుందని అన్నారు. ప్రస్తుతం అనేకమంది కేన్సర్‌వ్యాధితో బాధపడుతున్నారని, ముందుజాగ్రత్త తీసుకుంటే ప్రాణాలు కాపాడుకోవచ్చునని అన్నారు. ఈ సమావేశంలో టిపి ఆర్య శైలజ తుమ్మల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు

పెద్దాపురం : పెద్దాపురం నుండి రాజమహేంద్ర వరం వెళ్ళే ఎడిబి రహదారిలో నాన్‌స్టాప్ ఆర్టీసీబస్సు వర్షానికి జారి రోడ్డు ప్రక్కకు వెళ్ళింది. లోపలగల ప్రయాణికులకు ఏ విధమైన ప్రమాదం జరగలేదు. ఈ రహదారి విస్తరణకు ప్రభుత్వం త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు చెపుతున్నారు.

# బిఎల్‌వోల సమావేశం

అమలాపురం : స్థానిక నల్లవంతెన వద్ద గల అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో మండల తహశీల్ధార్ బేబీ జ్ఞానాంబ అధ్యక్షతన రెవిన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో నెం.44 అమలాపురం షెడ్యూల్ కులాల అసెంబ్లీ నియోజకవర్గంలోని బిఎల్‌ఓలకు, సూపర్ వైజర్సు ఎఇఆర్‌ఓలకు ఇఆర్‌ఓ నెట్‌పై ట్రైనింగ్, ఎన్‌విఎస్‌పిపై అవగాహన కల్పించడానికి సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశలో 2017 బిఎల్‌ఓలు, సూపర్ వైజర్లు, మున్సిపల్ కమిషనరు టిపిఓ, ఎఇఆర్‌ఓలు, ఎన్నికల డిప్యూటీ తహశీల్ధారులు పాల్గొన్నారు.

# మే 9వ తేదీన సత్యదేవుని హుండీల లెక్కింపు

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం శ్రీ స్వామివారి తాలూకా హుండీల లెక్కింపు మే నెల 9వ తారీఖున ఉదయం 7-30 ని.లకు తెరచుటకు,సదరు సొమ్మును బ్యాంకులో జమ చేయుటకు నిర్ణయించడమైనది.కావున భక్తులకు,గ్రామస్థులకు కార్యనిర్వహణాధికారి ఉత్తర్వులు మేరకు తెలియజేయడమైనది.

# ప్రశాంతి పాలిటెక్నిక్‌లో ప్రాంగణ ఎంపికలు

అచ్యుతాపురం: స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 12న హెటిరో డ్రగ్స్ పరిశ్రమ ప్రతినిదులు ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలకు ఐ.టి.ఐ (ఫిట్టర్), డిగ్రీ (కెమిస్ట్రీ) ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. డిగ్రీ చివరి సంవత్సరం పరిక్ష రాసిన అభ్యర్దులు కూడా అర్హులన్నారు. అర్హులైన అభ్యర్దులు 12వ తేదీ ఉదయం 10 గం॥లకు ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో హాజరవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం. 9553994510ను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ఛైర్మెన్ దర్మిరెడ్డి ప్రసాద్ కోరారు.

# రెండుపూటలా త్రాగునీరు సరఫరాచేయాలి

యానాం : ఫ్రాన్స్‌తిప్ప ప్రాంతంలోని వివిధ కాలనీలకు రెండుపూటలా త్రాగు నీటి సరఫరాను చేయాలని డిఎంకె కన్వీనర్ ఎస్‌ఎంటి భాషా డిమాండ్ చేశారు. ప్రజాపనులశాఖ అధికారులు పైపులైన్‌ల మరమ్మతుల పేరిట గత పదిరోజులుగా ఓల్డ్‌రాజీవ్‌నగర్, జిఎంసి బాలయోగి కాలనీ, కోనా వెంకటరత్నం కాలనీ, ఛత్రియపరిషత్ వెనుకగల కాలనీ, వీరబధ్ర కాలనీలకు ఒకపూటే నీటి సరఫరాచేస్తున్నారని ఆయన ఆరోపించారు. రూ. 60 కోట్లతో దవళేశ్వరం నుండి యానాం వరకు భూగర్భ పైపులైన్ నిర్మించి యానాం ప్రజలకు 100 సంవత్సఆరాలకు త్రాగునీరు అందుతుందని చెప్పిన నాయకులు దీనికి విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ఆయన విమర్శలు చేశారు. మంచినీటి చెరువుల్లో పూర్తిస్థాయిలో నీటి నిల్వలు ఉన్నప్పటికీ రెండుపూటలా ఎందుకు సరఫరాచేయటంలేదని ప్రశ్నించారు. దవళేశ్వరం నుండి భూగర్భ పైప్‌లైన్ ద్వారా మంచినీటి సరఫరా అవుతుందా లేదా దీనికి అధికారులు సమాధానం చెప్పాల న్నారు. ప్రజలకు దహార్తిని పూర్తిస్థాయిలో తీర్చడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యా రని దీనిపై పుదుచ్చేరి ప్రభుత్వానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. వారం రోజులలోగా ఆ ప్రాంతానికి రెండుపూటలా సరఫరాచేయాలని లేదంటే ఆందోళన కార్యక్రమంచేపడతామని అయన అన్నారు.

# నీటి యాజమాన్యంపై అవగాహన ఉండాలి

కాజులూరు: సాగులో రైతులు తొలిదశనుంచి నీటి యాజమన్య పద్ధతులపై తగిన అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయాధికారి వి. మురళీధర్ పేర్కొన్నారు. మండలంలోని దుగ్గుదురు, కుమేరు, ఉప్పుమిల్లి, కోలంక గ్రామాల్లో వ్యవసాధికారులు పర్యటించి సాగునీటి వినియోగంపై రైతులకు పలు సూచనలు చేశారు. వాతావరణం మార్పుల వలన వరిపంట పలు రకాల వ్యాధులు, తెగుళ్ల భారిన పడుతుందన్నారు.

రైతులు వ్యవసాయాధి కారులు సూచనలమేరకు తగిన సమయంలో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కాశా అప్పారావు, ఇంటికృష్ణ, కె. అప్పారావు, బి. సూర్యనారాయణ, జి. కృష్ణమూర్తి, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఆహ్లోదవాతావరణం.. అమరావతి ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్



అమలాపురం : విద్యార్థులకు వేసవి సెలవులు కావడంతో అమలాపురంలో ఏర్పాటు చేసిన అమరావతి ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఆహ్లోద వాతావరణం నెలకొంది. పట్టణంలోని శ్రీ వేంక టేశ్వరస్వామి వారి ఆలయం ఎదురుగా ఏర్పాటు చేసిన అమరావతి ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ పలువురిని అబ్బురపరుస్తోంది. పిల్లలు, పెద్దలు అన్న తేడా లేకుండా ప్రతిఒక్కరూ ఈ ఎగ్జిబిషన్‌కు వెళ్లి ఉల్లాసంగా గడుపుతున్నారు. సమ్మర్ స్పెషల్‌గా ఏర్పాటు చేసిన ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ చిన్నారులను విశేషంగా ఆకట్టుకుంటో ంది. ప్రతిరోజూ సాయంత్రం 5గంటల నుంచి 10గంటల వరకూ ఈ ఎగ్జిబిషన్ పనిచేస్తోంది. 80 అడుగుల జెయింట్‌వీల్, బ్రేక్ డ్యాన్స్, డ్రాగన్ ట్రైన్, సెలంబో, కొలంబస్, చిల్డ్రన్స్ రైడ్స్ అందరినీ విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఎగ్జి బిషన్ మేనేజర్లు కె.రాజేష్, కె.భానులు మాట్లాడుతూ తమ ఎగ్జిబిషన్‌కు పిల్లలతో పాటు పెద్దలు అధిక సంఖ్యలో విచ్చే స్తున్నారని అన్నారు. బ్రేక్ డ్యాన్స్, డ్రాగన్, ట్రైన్, సెలంబో, కొలంబస్, చిల్డ్రన్స్ రైడ్స్ చిన్నారులను ఎంతగానో ఆకట్టు కుంటున్నాయని తెలిపారు. ఎగ్జిబిషన్ ఎంతో విజయవంతంగా కొనసాగుతుందని మేనేజర్లు రాజేష్, భానులు తెలిపారు.

# ఆడ బిడ్డలకు రక్షగా.. కదులుదాం... ర్యాలీగా

విశాఖపట్నం : ఆడపిల్లలపై అత్యాచారాలు, లైంగిక దాడులకు వ్యతిరేకంగా మరియు ఆడపిల్లలకు రక్షణగా జిల్లా యంత్రాంగం జిల్లా కలెక్టర్ / జిల్లా మేజిస్ట్రేట్ వారి ఆధ్వర్యంలో 7వ తేదీ సాయంత్రం 4 గంటలకు జివిఎంసి ఎదురుగా గాంధీ విగ్రహం దగ్గర నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీని నిర్వహిస్తు న్నారు. ఇందులో అందరూ ప్రజలు, పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ మరియు ప్రభుత్వే తర ఉద్యోగులు, సంస్థలు, జిల్లా గ్రామీణా భివృద్ధి సంస్థ, జిల్లా వైద్యఆరోగ్య శాఖ, అర్బన్ కమ్యునిటీ డెవలప్‌మెంట్ శాఖ, జిల్లా విద్యా శాఖ, ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, మహి ళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ, జిల్లా పంచాయతీరాజ్ శాఖ, జిల్లా ప్రజాపరిషత్ శాఖ, జిల్లా యువజన శాఖ, జిల్లా పౌర సంబంధాల శాఖ మరియు ఇతర సంబంధిత శాఖలు వారి సిబ్బందితో సహా హాజరై ఈ ర్యాలీని విజయ వంతం చేయవలసిందిగా కోరుచున్నాం. నియోజ క వర్గస్థాయిలో నియోజకవర్గ ప్రత్యేక అధికారు లు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ స్థాయిలో సర్పంచ్‌లు, పంచాయతీ అధికారులు, స్వయం సహాయక సభ్యులు అందరూ పాల్గొని ర్యాలీని విజయవంతంచేయాలనీ కోరుతున్నారు.

# పీకే లాంటివాళ్ళు రాసిచ్చే స్పీచులు చదవడం మాని ధైర్యముంటే ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు రా...

## ఏపీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



మచిలీపట్నం : బందరు పోర్టు అలస్యమవడానికి వైసీపీ నాయకులు అడ్డుపడటమే కారణమని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మచిలీపట్నం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోమంత్రి ఉమ మాట్లాడుతూ, 100కోట్ల ముడుపులకు ఆశపడి నాడు వైఎస్ పోర్టును గిలకలదిండి నుండి గోగిలేరుకి మార్చారని, ముఖ్యమంత్రి గా ఉన్న వైఎస్ సమక్షంలోనే మైటాస్ సత్యం రామలింగరాజు కుటుంబసభ్యులపై దాడిచేసిన చరిత్ర జగన్ ది అని మంత్రి విమర్శించారు. జగన్, వైసీపీ నేతలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఎన్ని కుట్రలు చేసినా పోర్టు ఆగదని, జూన్, జులై నెలల్లో పనులు మొదలుపెట్టి వచ్చే ఎన్నికల్లోపే మచిలీపట్నానికి షిప్పు తీసుకువస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి పీఠం కోసం జగన్ పగటి కలలు కంటున్నాడు అవి ఎప్పటికీ నెరవేరవనీ, బందరు పోర్టును కట్టి చూపిస్తామని మంత్రి ఉమ అన్నారు. పట్టిసీమతో రైతులు ఆనందంగా ఉంటే చూడలేని జగన్ కనీసం కడప జిల్లాలో 11 టీఎంసీల నీరు నిల్వ చేసి పులివెందులదాకా పారించిన నీళ్లను చూడాలని మంత్రి హితబోధ చేశారు. పీకే లాంటివాళ్ళు రాసిచ్చే స్పీచులు చదవడం మాని ధైర్యముంటే ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు రావాలని మంత్రి సవాలు విసిరారు. ఓబుళాపురం గనుల అక్రమ తవ్వకాలద్వారా వేల కోట్లు దోచుకున్న గాలి జనార్ధన రెడ్డి అనునాయులకోసం ఏ2 విజయసాయి రెడ్డి బళ్లారిలో, బెంగళూరులో బీజేపీకి రహస్యంగా ప్రచారం చేస్తున్నాడని మంత్రి ఆరోపించారు.

ఢిల్లీలో విజయసాయి రెడ్డి, విజయమ్మ రహస్యంగా బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా ను కలిసి ఏం మాట్లాడారో ప్రజలకు చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ధైర్యంగా ఎదుర్కొని ముందుకు వెళతామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. వైఎస్ హయాంలో పోర్టును తరలిస్తే 500 రోజులకు పైగా దీక్షలు చేసి తిరిగి బందరు పోర్టును సాధించుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు 1,092 కోట్లుకు ప్రభుత్వ గ్యారంటీ ఇచ్చి బ్యాంక్ లోన్ తీసుకుని పోర్టు పనులు మొదలు పెట్టాలని అదేశించారని మంత్రి రవీంద్ర తెలిపారు.

# కీలకపోస్టులు ఖాళీ : కలక్టర్‌కు తప్పదు బదిలీ

విజయనగరం: జిల్లా పరిపాలనకు కేంద్రబింధువైన కలెక్టరేట్ కార్యాలయంలో పరిపాలన గాడితప్పింది. కలెక్టరేట్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారి, వికలాంగ సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు, జిల్లా పౌరసంబంధాలశాఖ అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక్కడ జాయింట్ కలెక్టర్‌గా పనిచేసిన శ్రీకేష్ బాలాజీ లఠ్కర్ నెలరోజుల క్రిందట ఇక్కడ నుంచి గుంటూరు జిల్లాకు బదిలీపై వెళ్లారు. అతని స్థానంలో ఇప్పటివరకు కొత్త జాయింట్ కలెక్టర్ నియామకం జరగలేదు. ఇటీవల జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్ కాకర్ల నాగేశ్వరరావు ఆదాయానికి మించి ఆస్తులున్నాయన్న ఆరోపణలపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి నాగేశ్వరరావును అరెస్టు చేసి జైలుకు పంపారు. ఏజేసీ స్థానంలో కూడా ఇంతవరకు కొత్త ఏజేసీని నియమించలేదు. జిల్లా రెవిన్యూ అధికారి ఆర్.ఎస్.రాజ్‌కుమార్ సోమవారం సాయంత్రం ఉద్యోగవిరమణ పొందారు. దీంతో కలెక్టరేట్‌లో కలెక్టర్ తరువాత స్థానాలైన జాయింట్ కలెక్టర్, అదనపు జాయింట్ కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారుల పోస్టులు ఖాళీ కావడంతో జిల్లా కలెక్టర్‌పై పనిఒత్తిడి పెరిగింది. అలాగే కలెక్టరేట్‌లోని వికలాంగ సంక్షేమశాఖ ఏడి, జిల్లా పోస్టులు కూడా ఖాళీ కావడంతో ఇన్‌ఛార్జుల పాలనలో ఇవి నడుస్తున్నాయి. ఇదిలా వుండగా జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్‌కు కూడా ఈవారంలో బదిలీ తప్పదన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రాష్ట్రప్రభుత్వం త్వరలోనే భారీ ఎత్తున ఐఎఎస్ అధికారుల బదిలీ ప్రక్రియ నిర్వహించనుందని తెలుస్తోంది. ఈ బదిలీల్లో జిల్లాకు ఖాళీపోస్టులను భర్తీ చేసేంతవరకు కలెక్టరేట్‌లో ప్రధానాధికారుల కొరత తప్పేట్లు లేదు. అదనపు జాయింట్ కలెక్టర్ బాధ్యతలను డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ సుబ్బారావుకు అప్పగించినప్పటికీ సుబ్బారావు తన సొంతశాఖలోనే తీరికలేకుండా పనిలో నిమగ్నం కావడంతో జాయింట్ కలెక్టర్ చాంబర్‌వైపు ఇంతవరకు ఆయన చూడలేదు. అదనపు జాయింట్ కలెక్టర్ బాధ్యతలను చేపట్టిన జిల్లా రెవిన్యూ అధికారికూడా రిటైర్డ్ కావడంతో ఇప్పుడు ఈ రెండుశాఖలు బాధ్యతలు ఎవరికి అప్పగించకుండా కలెక్టర్ తనవద్ద ఉంచుకున్నారు.

# నూతన వేతన ఒప్పందలోని ఆంక్షలను కేంద్రం వెంటనే ఉపసంహరించుకోవాలి

## - ఉక్కు అఖిలపక్ష కార్మిక యూనియన్ డిమాండ్




గాజువాక: నూతనవేతన ఒప్పందలోని ఆంక్షలను కేంద్రప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఉక్కు అఖిలపక్ష కార్మిక యూనియన్ డిమాండ్ చేసింది. శనివారం ఉక్కు సిఐటియు కార్యాలయంలో టియన్‌టియుసి నాయకులు విళ్ళారమ్మోహన్‌కుమార్ ఆద్వర్యంఓ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ సి.పి.యస్.టి.యు పిలుపు మేరకు ఉక్కు కార్మికుల సమస్యల పరిష్కారంకోసం సోమవారం నుంచి ఆందోళనకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వరంగ పరిశ్రమల ప్రైవేటీకీకరణను ఆపాలని, ఫిక్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్‌ను రద్దు చేయాని డిమాండ్ చేసారు. 7వ తేదీన కరపత్రాల పంపిణీ, 8,9తేదీలలో మెయిన్ గేట్, బి,సి,గేట్‌లలో ధర్మాలు, 9న నల్లబ్యాడ్జీల ప్రదర్శన, స్టీల్ ప్లాంట్‌లో అన్నివిభాగాలలో సమావేశాలు, అనంతరం గాజువాక ప్రధాన కూడలిలో బహిరంగసభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కార్మిక యూనియన్‌లు సి.ఐ.టి.యు, హెచ్‌ఎం.ఎస్, వి.ఎస్.ఈ.యు, డివిఆర్‌టియుసి ప్రతినిధులు వి.ప్రసాద్, దొమ్మేటిఅప్పారావు, జి.ఆర్.కెనాయుడు, టి.జగదీష్, డి.వి.రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జలభద్రత దిశగా చర్యలు: రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి

విజయనగరం: రాష్టంలో ప్రజలందరికీ జలభద్రత కల్పించే దిశగా ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంటుందని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి ,ఓ.ఎస్.డి.మరియు భూగర్భ జలశాఖ సంయుక్త సంచాలకులు వరప్రసాదరావు పేర్కొన్నారు. గత ఫిబ్రవరి 12వ తేదీ నుంచి జూన్ 1వతేదీ వరకు 116 రోజులుగా నిర్వహిస్తున్న జల సంరక్షణా కార్యక్రమంలో భాగంగా శనివారం జెడ్పీ సమావేశ భవనంలో సంబంధిత ఇరిగేషన్ అధికారులు, లైన్ డిపార్టుమెంట్, వ్యవసాయ అనుబంధ శాఖఅధికారులతో నిర్వహించే వర్క్‌షాపులో ఆయన ముఖ్య అతిధిగా ప్రసంగించారు. జల సంరక్షణ అభివృద్ధి జరుగుతుందని దీనిలో భాగంగా చెరువుల్లో పొదలు తొలగించటం, పూడికతీయటం, కట్టల పటిష్టీకరణ, తూములు, షట్టర్లు మరమ్మత్తులు, చెరువుల అనుసంధానం, చెక్‌డ్యాములు, ఊటకుంటలు, పంట సంజీవివని తదితర కార్యక్రమాలతో పాటు భూగర్భ జలాలు పెంపొందించటానికి వాన నీటి సంరక్షణ, రాఫిల్‌డ్యామ్ పనులు చేపట్టవలసి ఉన్నందున ఇంజినీర్లు నీటి లభ్యత, సద్వినియోగంపై అవగాహన కల్గివుండాలని సూచించారు. మైనర్ ఇరిగేషన్ ప్రధాన ఇంజినీర్ మల్లిఖార్జునరెడ్డి మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో నీటి కొరత వుందని, కొన్నిప్రాంతాల్లో నీరు అధికంగా వుందని కరువు, ఇతర సమస్యలు అధిగమించటానికి జల సంరక్షణ తోడ్పాటునిస్తుందని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఎప్పుడు నీటిని ఎలా వినియోగించుకోవాలో , ప్రాధిమిక రంగమైన వ్యవసాయానికి నీటి విడుదల పెంచాలని తెలిపారు. నదుల అనుసంధానం, చెట్లు నాటడం, వాతావరణాన్ని చల్లబరిచి వర్షపాతాన్ని పొంది భూగర్భ జలాల అభివృద్ధికి అంతా కృషి చేయాలని తెలిపారు. జిల్లా ఇరిగేషన్‌నోడల్ అధికారి, హెచ్.ఆర్.డి ప్రధాన ఇంజినీర్ వరదరాజు మాట్లాడుతూ 129 కోట్ల రూపాయలతో పూడికతీత ఖర్చు పెట్టామని తెలిపారు. దీంతో 182 లక్షల క్యూబిక్ మీటర్ల పూడికతీత, 641 మెట్రిక్ అడుగుల స్టోరేజి కెపాసిటీ పెంచటం జరిగిందని వివరించారు. 5,130 ఎకరాల ఆయకట్టు అభివృద్ధి చేశామని తెలిపారు.

నార్త్ కోస్ట్ ఇంజినీర్ ఎం.టి.రాజుమాటట్లాడుతూ సేద్యం, త్రాగునీరు,పరిశ్రమలకు 96 టి.ఎం.సిల నీరు అవసరం కాగా 49 టిఎంసిల నీరు మాత్రమే లభ్ధిత వుందని తెలిపారు. మిగిలిన 47టిఎంసిల నీటి సాధనకు ఉత్తరాధ్ర సుజల స్రవంతి, చెరువుల్లో పూడికతీత, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రెక్చర్ల నిర్మాణం,వ్యవసాయ, ఉద్యాన వన పంటల విస్తరణ జరుగుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో తోటపల్లి , బొబ్బిలి పర్యవేక్షక ఇంజినీర్లు పోలేశ్వరరావు, సూర్యకుమార్, ఇ.ఇ., డిఇ,ఎఇఇ, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.



మహిళలు, బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులకు నిరసనగా శనివారం వైకాపా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న వైకాపా నేతలు. ఈ ర్యాలీలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మచిలీపట్నంలో పోలీసు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న పోలీసు కానిస్టేబుళ్ల పాసింగ్ ఔట్ పెరేడ్ లో పాల్గొని గౌరవ వందనం స్వీకరించిన రాష్ట్ర మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర. ఈ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ట్రైనీలకు మంత్రి ఉమ అవార్డులు అందచేశారు. చట్టానికి రక్షణగా ఉంటూ, ఉగ్రవాదులు, నేరస్తుల పాలిటి సింహస్వప్నమై, నీతి నిజాయితిలతో పౌరులకు సేవాలందించాలని మంత్రి అభిలషించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, జిల్లా ఎస్పీ త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా తూర్పు నౌకాదళం ఉచిత వైద్యశిబిరం



విశాఖపట్నం: తూర్పు నౌకాదళం 50వ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమ ములలో భాగంగా ఎన్‌హెచ్‌ఎస్ కళ్యాణి తూర్పు నౌకాదళం విశాఖపట్నంలోని యారాడ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ వైద్య శిబిరంలో భాగంగా గ్రామస్తులకు పూర్తి సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. తూర్పు నౌకాదళ వైద్య సిబ్బంది, వైద్యాధికారులు ఈ శిబిరంలో తమ వైద్య సేవలు అందించారు. పిల్లల చర్మ, దంత, కంటి, జనరల్ వైద్య నిపుణులు శిబిరంలో పరీక్షలు నిర్వహించారు. వారికి కావలసిన మందులను ఉచితంగా అందించారు. పారా మెడికల్ సిబ్బంది సహా 13మంది మెడికల్ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కమాండింగ్ ఆఫీసర్ ఎన్‌హెచ్‌ఎస్ కళ్యాణి సర్జన్ కమెడోర్ ఎ. కర్మార్కర్ నేతృత్వంలో శిబిరం నిర్వహింపబడింది. కార్య్ర కమంలో తూర్పు నౌకాదళం సిబ్బంది చీఫ్, ఎవిఎస్‌ఎం., విఎస్‌ఎం వైద్య అధికారి ఎంఎస్ పవార్ తదతరులు పల్గొన్నారు. ప్రాంతీయులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు, ఇపిజి, విఎస్ఆర్ ల్యాబ్ సౌకర్యాలు అందుకున్నారు.

# బి..రడీ..రోడ్లపై వాహనాల గారడీ



విజయనగరం : ఉత్తిపుణ్యానికి ఉసురుతీస్తున్నాయి.. రోడ్డున పోయేవారి ప్రాణాలు తోడేస్తున్నాయి. అడుగడుగునా స్పీడ్‌బ్రేకర్లతో వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. ఎక్కడ ఏ స్పీడ్‌బ్రేకర్ ఉందేమోనని చూసుకోవడమే సరిపోతుంది. అది జాతీయ రహదారా, రాష్ట్రరహదారా, ఆఖరికి పట్టణంలోని రహదారా లేక ఒక కాలనీలోని రహదారా అన్నది లెక్కకాదు. ఏ రహదారి చూసినా అడుగడుగునా స్పీడ్‌బ్రేకర్లే. అవికూడా అరఅడుగు నుంచి అడుగు ఎత్తువరకు వేస్తున్నారు. ఎవరికి నచ్చినట్లు వారు వేసుకుంటున్నారు. ఎవరికి ఎలా తోస్తే అలా చేస్తున్నారు. కాలనీలో మీ ఇంటిముందు కూడా కావాలంటే మీరు కూడా ఒక స్పీడ్‌బ్రేకర్ వేసుకోవచ్చు.

**నిబంధనలు గాలిలోకి :**

గౌరవ శాసనసభలు చట్టాలు చేశాయి. ఉన్నతాధికారులు అవసరం మేరకు నియమనిబంధనలు ఆ చట్టాలకు జతచేశారు. ఎక్కడెక్కడ ఏ పరిస్థితుల్లో స్పీడ్‌బ్రేకర్లు వేయాలన్నదానికి ఒక దిశానిర్దేశం ఉంది. ఇది రోడ్లు భవనాలశాఖ, పోలీసులు సంయుక్తంగా ఆలోచించి అవగాహనతో చేయాల్సిన కార్యక్రమం. కానీ ఇప్పుడు ఎవరికివారే నిర్ణేతలయ్యారు. అదొక శివారు కాలనీ. అందులో ఓ మారుమూల చిన్నపాటి రహదారి. అక్కడ కూడా ఓ స్పీడ్‌బ్రేకర్ వెలిసింది. ఎందుకూ అంటే వాళ్లింట్లో చిన్నపిల్లలున్నారు. వారు రోడ్డుమీదే తిరుగుతుంటారు. వాహనాలు వస్తే ప్రమాదం కాబట్టి అప్పటికప్పుడు రాత్రికి రాత్రి ఒక స్పీడ్‌బ్రేకర్ వేసేసుకున్నారు. ప్రస్తుతం జిల్లా కేంద్రమైన విజయనగరం పట్టణంతో పాటు జిల్లాలోని అన్నిగ్రామాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

**జాతీయ రహదారులపై కూడా :**

నిబంధనల ప్రకారం జాతీయ రహదారులపై ఎత్తైన స్పీడ్‌బ్రేకర్లు వేయకూడదు. కానీ విజయనగరం పరిసర ప్రాంతాల్లో ఉన్న జాతీయ రహదారులపై ఎక్కడబడితే అక్కడే స్పీడ్‌బ్రేకర్లు దర్శనమిస్తాయి. ఇక్కడ కూడా ఎవరికివారు నచ్చినచోట్ల స్పీడ్‌బ్రేకర్లు వేసేసుకుంటున్నారు. బైపాస్ రహదారుల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది.

రోడ్డుకు అడ్డంగా డ్రమ్ములు :

ఇవి చాలవన్నట్లు రహదారులపై అటూ ఇటూ అడ్డంగా ఇసుకతో నింపిన డ్రమ్ములను పెడుతున్నారు. మరికొన్ని చోట్ల ఏకంగా రోడ్లకు అడ్డంగా బారీకేడ్లను ఉంచుతున్నారు. ఇది ఏ చట్టంలో ఉందో తెలీదు. విజయనగరం నుంచి విశాఖపట్నానికి వెళ్లే రహదారిలో అడుగడుగునా రోడ్డుకు అడ్డంగా ఈ డ్రమ్ములే కనిపిస్తాయి. వాహనదారులు తమ వాహనాన్ని పాముమాదిరిగా మెలికలు తిప్పుతూ నడపాలి. ఏమాత్రం ఏమరుపాటు వచ్చినా ప్రాణాలు గోవిందా!

**ఇదేమిచోద్యం :**

అసలు ఎవరు చెప్పారు, ఏమిచెప్పారో అంతుపట్టడం లేదు. వాహనాల వేగాన్ని నిరోధించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు చూడకుండా కేవలం స్పీడ్‌బ్రేకర్లపైనే ఆదారపడడం ఆశ్చర్యం కలిగిస్తుంది. నిజానికి వాహనదారులు పరిమితికి మించి వేగంతో వెళుతుంటే వారిని నిరోధించాల్సిన బాధ్యత పోలీసువారిదే. ట్రాఫిక్ పోలీసులు, సివిల్ పోలీసులు తమ విధినిర్వహణలో భాగంగా వేగంగా వెళ్లే వాహనాలను గుర్తించి, అటకాయించి వారిపై చర్యలు తీసుకోవాలి. జాతీయ రహదారులపై స్పీడ్‌గన్ ఉపయోగించి వాహన వేగాన్ని నియంత్రించాలి. విశేషం ఏమిటంటే విధుల్లో ఉన్న పోలీసులు ఎవరూ కూడా వాహన వేగాన్ని గమనించడం లేదు. వారు అటూ ఇటూ తిరుగుతో, సెల్‌ఫోన్‌లో మాట్లాడుకుంటో, రోడ్డుప్రక్కన వాహనదారులను అధిలిస్తో కాలక్షేపం చేస్తున్నారు. కంటిముందు ఏ వాహనం వేగంగా వెళ్లినా వారు పట్టించుకోరు. రోడ్డుకు అడ్డంగా డ్రమ్ములు పెట్టేసి, బారీకేడ్లు ఏర్పాటుచేసేసి, స్పీడ్‌బ్రేకర్లు వేసి చోద్యం చూస్తూ కాలక్షేపం చేస్తున్నారు. అంతే తప్ప వేగాన్ని నిరోధించేందుకు తమవంతు ప్రయత్నం మాత్రం చేయడం లేదు.

**ప్రాణాంతకం :**

ఇలా ఎక్కడ బడితే అక్కడ స్పీడ్‌బ్రేకర్లను వేయడం వలన, రోడ్డుకు అడ్డంగా డ్రమ్ములు పెట్టడం వలన ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నాయో అటు పోలీసులు కానీ, ఇటు రోడ్ల భవనాలశాఖ అధికారులు కానీ గ్రహించడం లేదు. స్పీడ్‌బ్రేకర్లు అరడుగు పైన ఉండడంతో వాహనాలు వాటిపైనుంచి వెళ్లిన సందర్భంలో తిరగబడుతున్నాయి. భారీ వాహనాలు అక్కడ సడన్‌గా బ్రేక్ వేయడంతో అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇంకో విశేషమేమిటంటే స్పీడ్‌బ్రేకర్లు ఉన్న విషయంగాని, డ్రమ్ములు పెట్టిన విషయం కానీ ఎక్కడా సూచిక బోర్డులు ఉండవు. రాత్రివేళల్లో దగ్గరకి వచ్చేంతవరకు అవి కనిపించవు. అప్పుడు బ్రేక్ వేసినా ఫలితం ఉండదు. ఇలా ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఒక్కొక్కసారి ప్రాణాలే పోతున్నాయి. హెల్మెట్ పెట్టుకోండి ప్రాణాలు రక్షించుకోండి అంటూ ఊదరగొడుతున్న పోలీసులు స్పీడ్‌బ్రేకర్ల విషయంలో ఎందుకు ఆలోచించలేకపోతున్నారో అర్థం కావడం లేదన్న విమర్శ సర్వత్ర వ్యక్తమవుతోంది. మీ ప్రాణం కోసమే మా తాపత్రయం అని చెప్పు పోలీసులు వాహనదారుల ప్రాణాలతో ఇలా ఎందుకు చలగాటమాడుతున్నారో బోధపడదు. రోగాన్ని బట్టి మందువేయాలి. వాహనవేగాన్ని నిరోధించడానికి చట్టపరంగా దారులున్నాయి. అవన్నీ వదిలేసి ఇలాగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం ఎంతవరకు సబబు అని పలువురు వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. బహుశా ఏదో జరగరానిది జరిగి కొన్ని ప్రాణాలు పోతేనేగాని అటు పోలీసులు గాని, ఇటు అధికారులుగానీ స్పందించరేమో! హతోస్మి!!